కిరాయి మనుష్యులు నాటకంతో ఆంధ్ర నాటక రంగంలో
తిరుగులేని సృష్టించిన శ్రీ భోయిన నగారి ఇద్దరి కళా సృష్టి

దేవుడా - పారిపో! [నాటకం]

రచయిత



బైన బోయిన

నవరత్నా బుక్ సెంటర్

కాళేశ్వరరావు రోడ్ : : విజయవాడ - 2.

ఆంధ్రప్రదేశ్ అంతటా ఎందరో ప్రదర్శనలిచ్చి ప్ర-
విజయవిహారం చేస్తున్న
మా [స్వంత] నాటికలు – నాటకాలు

1 [illegible]	(నాటకం)	[illegible]	[illegible]
2 దేవుడా [illegible]	”	”	[illegible]
3 ముగ్గురూ ముగ్గురే!	”	”	[illegible]
4 అంది మాటలు	”	”	[illegible]
5 విద్యార్థి ప్రపంచ	(నాటిక)	”	2=[illegible]
6 ఈ ప్రజలకు వారోత్సవ	”	”	2=[illegible]
7 కనువిప్పు	”	”	2=50
8 (అరె) [illegible]	”	”	[illegible]
9 [illegible] (నాటకం)		([illegible])	[illegible]
10 [illegible] (నాటిక)		”	2=[illegible]
11 [illegible]		”	2=5[illegible]
12 [illegible]	”	”	2=50
13 [illegible]	”	”	2=[illegible]0
14 [illegible]	”	”	2=5[illegible]
15 అంధకారంలో ఆశాజ్యోతి	”	”	2=[illegible]0
16 దేవుడు చేసిన బొమ్మలు	”	”	2=[illegible]
17 [illegible]	”	”	2=5[illegible]
18 [illegible]	”	”	2=50
19 [illegible] (నాటకం)			5=[illegible]0
20 [illegible]	”	”	5=[illegible]
21 [illegible]	”	”	2=50

22	[illegible]	(నాటకం)	గరికపాటి	[illegible]
23	[illegible]	"	"	[illegible]
24	[illegible]	(నాటిక)	"	2=[illegible]
25	[illegible]	(నాటకం)	"	[illegible]
26	[illegible]	(నాటిక)	[illegible]	[illegible]
27	[illegible]	(నాటకం)	"	[illegible]
28	[illegible]	[నాటిక]	సుభాష్	[illegible]
29	[illegible]	[నాటకం]	యస్. ఏ. భాషా	[illegible]
30	[illegible]	"	"	[illegible]
31	[illegible]	(నాటకం)	[illegible]	[illegible]
32	[illegible]	"	"	[illegible]
33	ఆనవ్వారాలు	[నాటిక]	యస్. సుబ్బారావు	3=[illegible]
34	పరశట్న సందేశం	"	"	[illegible]
35	పిచ్చివాళ్ళ సోషలిజం	"	కర్నూరవు ఆంజనేయులు	2=50

మరియు ప్రముఖ రచయిత

శ్రీ గరికపాటి గారి నుండి వెలువడిన

12 [illegible] హాస్య ఏకపాత్రలు సెట్. 12=00

గమనిక

మీకే పుస్తకము కావలసినను పుస్తకము వెల M. O. చేయండి. పోస్టు ఖర్చులకు V. P. పెట్టబడును.

ఇట్లు,
ప్రచురణకర్త
శ్రీ బి. కె. ఆర్. మూర్తి

కృతజ్ఞతలు

ఈ నాటక రచనలో నాకు అమూల్య సలహాలు ఒసగిన డా॥ శ్రీ శ్రీ ఎమ్. ఎస్. హంపేస్, కె. నాగేశ్వరరావు, పి. రామ్‌ప్రసాద్, కె. అప్పారావు, కె. బ్రహ్మాచార్య, రత్నకుమార్, భవానిగార్లకు —

నా కళాసృష్టికి బాటవేసే నా గురువుగారు శ్రీ భగవాన్ ... బాబురావు, డి. వి. సూర్యారావు (...) పేక శిఖామణిగార్లకు—

నా నాటకాలకు అన్నివిధాలా సహకార మిస్తున్న ఆర్ట్స్ సంఘం (కంతెనూతలపాడు) వారికి, చందవోలు దగ్గరున్న కళాపోషకులకు కళాసేవలో నన్ను ఆశీర్వదిస్తున్న నా తల్లిదండ్రులు శ్రీ ద్వైపాయన శివయ్య-వెంకటసుబ్బమ్మ గార్లకు —

నాటక రచయితగా నన్ను పరిచయం చేసిన శ్రీ బి. కె. ఆర్. మూర్తిగారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు!

ఇట్లు,
ద్వైపాయన వెంకటేశ్వర్లు

[illegible]

[illegible]

నటవర్గం:

[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
మోహన్	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	ఎస్. [illegible]
[illegible]	—	బి. [illegible]లింగం
[illegible]	—	పి. సుబ్బారావు
ఆఫీసర్	—	కె. రంగారావు
[illegible]	—	డి. సుబ్బారావు
[illegible]రాముడు	—	ఐ. [illegible]రావు
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible] నాగకుమారి
[illegible]	—	[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] !

నాటక పాత్రధారులు :

[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]

మరియు

[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]

[illegible] వెల్లర్ : [illegible]

దేవుడా పారిపో!

[అది ఒక ఉద్యానవనం. రకరకాల పూలమొక్కలతో, లతలతో శోభాయమానంగా ఉంటుంది. మధ్యభాగములో ఒక సిమెంటు బెంచీ ఉంటుంది]

-: తెర లేచింది :-

సరోజ ప్రియునికొరకు ఎదురుచూస్తుంది. ప్రకృతి సౌందర్యంచేత పులకరించుటకి ఒక పాట పాడుతూ నృత్యం చేస్తుంది]

-: సరోజ సింగల్ సాంగ్ :-

పాట అయిపోయింది. ప్రతాప్ ప్రవేశం. మెడలో కెమేరా, సరోజను, ఫోటో తీయును]

సరో : ఆఁ : ఏమిటి ?

ప్రతా : అందమైన నీ రూపాన్ని ఈ కెమేరాలో దాచేశాను. పసందైన నీ పరువాన్ని నేను దోచేశాను.

సరో : దోచుకోవటకు నీవు దొంగవా ?

ప్రతా : నీవు దాచుకున్న పరువాలను దోచుకోకుంటే ఎలా ?

సరో : ఛీ : పో :

ప్రతా : నా మీద నీకు ఎంతో ప్రేమ ఉంటేనే, ఛీఛో అంటూ చిరుకోపంతో చిందులు వేస్తున్నావు. ఆ చిందులే మన ప్రేమ బంధాలు కావాలి.

సరో : ఏమిటి ప్రతాప్! బంధాలూ, బాంధవ్యాలు వరకు వచ్చావు?

ప్రతా : అవన్నీ తరువాత; సరోజా! నీవు పాడిన పాట నా హృదయ మందిరాన్ని రాగమయం చేసింది. ప్రకృతి వడిలోని ఒక దేవ కన్యలా నీవు నాట్యం చేస్తూ ఉంటె ఈ ప్రకృతికే ఒక ప్రత్యేకత ఏర్పడింపచేసె నమ్ము.

సరో ; అలాగా!

ప్రతా : నల్లని కురులలోని సిరిమల్లెల పరిమళాలు, గలగలపారే ఆ సెల యేటి గలగలలు, పైరగాలికి పరవశించిపోతూ ఉన్న ఈ పరువాల బొమ్మను అందుకోవాలని నా మనసు ఆరాటపడుతుంది.

సరో : ప్రతాప్! జీవితంలో ఎన్నో కోరికలు చెలరేగుతాయి. కానీ అవి అన్నీ నెరవేరవు.

ప్రతా : ఈ ప్రతాప్‌కి అసాధ్యమైనది లేదు. సరోజా!

సరో ; అవి కేవలం నీవనుకుంటే ఎలా?

ప్రతా ; మరి?

సరో : తక్కువ మాట్లాడి ఎక్కువ పని చెయ్యమన్నారు మన పెద్దలు.

ప్రతా ; సరోజా! పెద్దలూ, పెద్దలూ, పనీ పాటా లేకుండా ఏవేవో చెప్తారు. వారు వెళ్ళారు. కానీ, అవి అమలుపెడ్తే మనం కష్టాల్ని ఎదు ర్కొంటున్నాం. ఎవరు ఏమన్నా నాకు అనవసరం. నాకు కావల సింది నీవు.

సరో : ఆఁ! ప్రతాప్!

ప్రతా ; ఔను. నా మదిలో ఏనాడూ కలగని కోర్కెలు ఈనాడు నిన్ను చూస్తే మేల్కొంటున్నాయి. మూగబోయిన నా భావాలు ఇప్పుడి ప్పుడే పలుకుతున్నాయి. నీ ఆటపాటలు నన్ను పిచ్చివాణ్ని చేశాయి. నీవులేని నా జీవితం-అమావాస్యలా ఉంటుంది.

సరో : ఏమిటీ మాటలు?

ప్రతా : ఇవి మాటలుకావు. మన భవిష్యత్తుకు బంగారు బాటలు.

సరో : ప్రతాప్! అసలు నీ ఉద్దేశ్యం ఏమిటి?

ప్రతా : నా ఉద్దేశ్యాలను నీ మాటలతో ఉరి తియ్యనంటే చెప్తాను.

సరో : తెలియకుండానే ఎలా?

ప్రతా : నేను నిన్ను ప్రేమిస్తున్నాను. పెండ్లి చేసుకుంటాను.

సరో : నన్ను ప్రేమిస్తున్నావా?

ప్రతా : ప్రేమకాదు. ఆరాధన అంటె సరిపోతుంది.

సరో : ప్రతాప్! జీవితమంటే మనంచూసే ఈస్టమన్‌కలర్ సినిమాలు కావు, నవలల్లో చదివే అందమైన అల్లికలూ కావు. వికసించిన రెండు జీవితాలు తొలి మధుర కలయిక.

ప్రతా : ఆ రెండు జీవితాలు నీవూ నేనూ కాకూడదా?

సరో : అందుకు నేను అంగీకరించను.

ప్రతా : ఏం?

సరో : అది అంతే?

ప్రతా : ఎందుకూ అంటున్నా?

సరో : నీవు నన్ను ప్రేమించవద్దు. ఆరాధించవద్దు. కానీ, నీవంటే —

ప్రతా : నీవు నన్ను ప్రేమించుట లేదా సరోజా?

సరో : ప్రేమిస్తున్నాను.

ప్రతా : మరి అభ్యంతర మెందుకు?

సరో : ఒక అన్నయ్యగా ప్రేమిస్తున్నాను.

ప్రతా : సరోజా!

సరో : ప్రతాప్! నింగి నేల ఏకమౌతాయా? సూర్యచంద్రులు ఒకటౌతారా?

ప్రతా : సరోజా! ఇప్పటి వరకు ఈ ప్రతాప్ మంచితనాన్నె చూశావు. ఇక నా ప్రతాపాన్ని కళ్ళారా చూస్తావు. నేను తలుచుకుంటే నింగి నేల ఏకమౌతాయి. సూర్య చంద్రులు ఒకటౌతారు.

సరో : అది నీ భ్రమ!

ప్రతా : భ్రమలో ఉన్నది నీవు.

సరో ; నేమన్నాక నీవున్నాకీ కనిపిస్తూనేఉంది. నాకు తెలియకుండా నన్ను ప్రేమించి నీలోనే నీవు ఊహలలో ఊగిపోయావు. అసలు నీకీ అధికార మెవరిచ్చారు ?

ప్రతా : కమల వందుగ గాలిస్తున్న ఈ ప్రకృతిని చూడమని ఎవరిచ్చారు నీకీ అధికారం, పరువంలో పరవసించిపోతూ పైలా పచ్చీలా ఆడ మని అధికారం ఎవరిచ్చారు ?

సరో ; వయసు !

ప్రతా ; నాకూ ఆ వయస్సే వలపు వంతెన వేసింది.

సరో : ప్రతాప్ మంచిగా చెప్తున్నా. నన్ను నీవు పెండ్లాడలేవు, నన్ను అల్లరి చేయకు.

ప్రతా : (నవ్వుతూ) సరోజా ! కోరుకున్న వస్తువును పొందటంలో ఇంత వరకూ అపజయ మెరుగనీ ప్రతాప్ ! రంగు రంగుల రామచిలుకలు ఎన్నో ఈ ప్రతాప్ అందానికి దాసులై తమ అందాలను చిందించి అమృతంగా అందిరారు. కాముక దృష్టితో చూచి కామించానని అనుకున్నావా ? కాదు, కాదు. ప్రేమపూర్వకంగా ఆరాధించాను. సరోజా ! నాతో సవాలుచేసి ఇంతవరకూ బ్రతికి బట్టకట్టిన వాడులేడు. నన్ను ఛీ అని ఛీదరించావా నీ బ్రతుకే చీకటి అవుతుంది.

సరో ; బెదిరిస్తున్నావా ?

ప్రతా : (నవ్వి) నిన్ను బెదిరించేదాకావస్తే నా ప్రెస్టేజి ఫెయిలవుతుంది. బెదిరించేలా, ప్రేమతో నన్ను వారించమంటున్నాను.

సరో : అది అసంభవం!

ప్రతా ; నీలాగే పట్టుపట్టి మట్టిపాలైన మగువలెందరో ఉన్నారు. (దగ్గరగా పోవును) గుట్టుగా నా మాటలువింటే నీ బ్రతుకు రట్టుకాదు. ఏమంటావు ?

సరో : ఛీ మనసులేని మగువతో ఎన్నాళ్ళు కాపురం చేస్తావు.

ప్రతా ; ఎన్నోరోజులు కాపురం చెయ్యాలా. జెస్ట్ ఒన్‌నైట్. ఒకే ఒక రాత్రి. అదే మధురరాత్రి. ఒక ఆడదానికి ఒక రాత్రిచాలు. రెండవ రాత్రికి ఎంగిలిపాలు (దగ్గరగా పోవును) రా (పట్టుకోబోవును)

సరో ; వదులు, నన్నొదులు. (పెనుగులాడి ప్రక్కకిపోయి) ప్రతాప్ ! వన్నెందుకిలా వేధిస్తావు వెళ్ళిపో !

ప్రతా : నీ అందంలోపడి అంధుడనైనాక దారి కనిపించుటలేదు.

సరో ; కామంతో కళ్ళు మూసుకపోయాయి

ప్రతా ; కామాంధుడనూ, కౌగిళ్ళ రాయుడనూ, ఏమైనా అను కానీ నీ కౌగిలిలో నాకు కాస్త చోటుంచు.

సరో ; ఆ!! ఎవరో వస్తున్నారు. ప్రతాప్ వెళ్ళిపో !

ప్రతా : సరోజా ! ఈ రోజు తప్పించుకున్నా - మరొక రోజునైనా నీవు నా దానవు. అదిమాత్రం మర్చిపోకు వస్తా (పోవును — సత్యానంద్ - ప్రవేశం)

ఆన ; సరోజా !

సరో ; అన్నయ్యా !

ఆన ; ఏమిటమ్మా ! ఇలా వంటరిగా ఉన్నావు ?

సరో ; మనసేమీ బాగు లేకుంటే ఇలా వచ్చాను.

ఆన : సరోజా ! విశ్వం కనిపించాడా ?

సరో ; కనిపించలేదు. ఎందుకన్నయ్యా ?

ఆన ; ఈరోజు నేను పట్నమెళ్ళిపోతున్నాను కదమ్మా.

సరో ; లేడికి లేచిందే పరుగన్నట్లు ఇవ్వాళే ప్రయాణమా ?

ఆన ; కాదు చెల్లీ ! నేను కన్నకలలు ఫలించాయి.

సరో : అంటే ?

ఆన ; నా చిన్నారి చెల్లిని ! ఒక అందాల చెలికాడి చెంతచేర్చి నేను పట్నమెళ్ళిపోతాను.

సరో ; ఛీ పో అన్నయ్యా ?

ఆన : అదిగో సిగ్గు దొంతరలు నీ అందానికి మెరుగులు దిద్దుతున్నాయి. పెండ్లి విషయం ఎత్తగానే ప్రతి ఆడపిల్లా సిగ్గుల మొగ్గలు వేస్తారు. చెల్లీ విశ్వం మంచివాడూ ! అందులోనూ నీవు ప్రేమించినవాడు. మీ పెండ్లికి నాన్నగారు మహదానందంతో పచ్చ జెండా చూపారు.

వివాహానికి నీకూ పెండ్లి జరిపించాలని కలలు కన్నాను. ఈరోజు నా కలలు ఫలించాయి.

సరో : అన్నయ్యా!

ఆన : చెల్లీ! పెండ్లికూతురిలా అత్తవారింట అడుగు పెట్టిన తర్వాత ఈ అన్నయ్యని మర్చిపోవుగదా!

సరో : ఆ దేవుణ్ణయినా మర్చిపోగలనేమోగాని, నిన్ను మర్చిపోతానా అన్నయ్యా?

ఆన : ఈ అన్నయ్యకు అంతకంటె ఏం కావాలమ్మా!

సరో : అఁ! అన్నయ్యా మర్చేపోయాను; ఇవ్వాళ విశ్వం ఫ్రెండ్ రమేష్ మద్రాసునుంచి ఈరోజే వస్తున్నారు.

ఆన : ఓ అదా విశేషం. సరే నేనువెళ్ళి విశ్వంతో మాట్లాడి వస్తాను.

సరో : సరే అన్నయ్యా.

(సత్యానంద్ బయటికెళ్ళాడు)
(సరోజ ఉత్సాహంతో కూనిరాగం తీస్తుంది)
(బయటనుంచి కిరణ్ ప్రవేశం సిగరెట్ తాగుతూ)

కిర : Hallo Miss.

సరో : ఓ. కిరణ్! ఏమిటిలా వచ్చారు!

కిర : రాకూడదా?

సరో : ఎప్పుడూ మీరు ఇలాంటి ప్రదేశాలకు రారుకదా!

కిర : అంటే మీ ఉద్దేశ్యం?

సరో : మీరు ఎప్పుడూ బిజీగా ఉంటుంటారు కదా.

కిర : ఆ బిజీలోనే నా జీవితం గజిబిజి అయింది. ఇకమంచి ఎలాంటి పనీలేదు. ఉన్నది ఒకే ఒకపని.

సరో : ఏంటో ఆ పని?

కిర : అందాన్ని ఆస్వాదించుట.

సరో : (మౌనం)

కిర : సరోజా! ఇక్కడ ఈ ప్రకృతి ఒడిలో నీకేమనిపిస్తుంది

సరో : ఏమనిపిస్తుంది ?

కిర : నీకేమీ గుర్తుకు రావటంలేదా ?

సరో : అలా గుర్తుకు రావడానికి అంత మధురమైన మరపురాని సంఘటన ఏమున్నది కనుక.

కిర : చిన్ననాటి మన చిలిపి చేష్టలు గుర్తుకు రావటంలేదా ?

సరో : భలేవాడివి కిరణ్ ! (నవ్వింది)

కిర : కరెక్టు ! నీవు చిన్నతనంలోకూడా ఇలాగే నవ్వుతూ ఉండేదానివి !

సరో : (నవ్వింది)

కిర : సరోజా ! మధురమైన నీ నవ్వు నా మనసును జివ్వుజివ్వున లాగేస్తుంది. నీవు నవ్వుతూఉంటే అమృతపు అక్షింతలు చల్లినట్లుగా, సన్నాయి నాదాలు మారు మ్రోగినట్లుగా ఉంది, మెల్లగా, మెల మెల్లగా అడుగులో అడుగువేస్తు, చిరునవ్వున చిరుజల్లుగ చిలుకరిస్తూ ఒయ్యారాన్ని ఒలకబోస్తుఉంటే వనదేవత కదిలినట్లుగాఉంది. ప్రకృతే నూత్నకాంతులతో రూపుదిద్దుకున్నట్లుగా ఉంది.

సరో : కిరణ్ !

కిర : కోపమెందుకే కోమలాంగి !

సరో : మిష్టర్ కిరణ్ ! మన చిన్ననాటి స్నేహమా అంటూ ఇంతవరకూ ఊరకున్నాను. నీవు ఆ గౌరవాన్ని నిల్పుకోలేకపోయావు. మర్యాదగా వెళ్ళు.

కిర : (నవ్వి) ఈ తోట నీదికాదు, మవ్వు పొమ్మంటే పోవటానికీ, ఉండమంటే ఉండటానికి, సరోజా ! నీవు హాయిగా జీవితాన్ని అనుభవించాలంటే నన్ను పెండ్లాడు. మనసారా నన్ను నీ వాడ్నిగా చేసుకో ! సంతోష సాగరంలో స్నానాలాడిస్తాను. ఆనందపు ఆకాశంలో విహరింపజేస్తాను.

సరో : ఆ శ్రమ మీకు అక్కరలేదు.

కిర : బెదిరిపోకే బాలా ! (పట్టుకోబోవును పెనుగులాట)

సరో : కిరణ్ ! ఏమిటీ గోల ?

కిర : గోలకాదు. ప్రేమలీల ?

సరో : ఛీ!

కిర : ఛీ అని ఛీదరించినా నీలోని సింగారం చిందులు వేస్తుంది. సరోజా! నాకంటే అందగాడ్ని నీవు పెండ్లాడగలవా?

సరో : కిరణ్, నీవు అందగాడివే కానీ నాకు నీపై ప్రేమలేదు. దయచేసి నన్ను పోనియ్యి.

కిర : ఎక్కడికి పోతావ్?

సరో : నా గమ్యానికి!

కిర : నీగమ్యం అగమ్యంగా ఉంది. అటుకాదు నీ గమ్యం ఇటు (తనవైపు చూపుతూ)

సరో : నా గమ్యమేంటో నాకు బాగా తెలుసు!

కిర : ఏం తెలుసు! నల్లని చీకటిని తెల్లని వెలుగని భ్రమించి ఆ చీకటిలో చిక్కుకు పోవటం తెలుసు. కాలకూటవిషాన్ని అమృతమని భావించి భ్రమించి త్రాగే కన్నెపిల్లవి. నీకేం తెలుసు?

శిష్య : (ప్రవేశం) నిమ్మకాయ పులుసు?

కిర : రేయ్! శఠగోపురం! ఏమిటిలా వచ్చావు?

శిష్య : నేనా అండీ! మరే మరే మిమ్మల్ని చూట్టానికి హ హ హ ....

కిర : రేయ్! పళ్ళు రాలిపోతాయ్!

శిష్య : బత్తాయిపళ్ళు, నిమ్మపళ్ళు, జాంపళ్ళు ఏం లేవుకదండీ?

కిర : నోర్మూసుకొని బయటికి నడువు?

శిష్య : (నోర్మూసుకుని బయటికి నడుస్తాడు)

కిర : సరోజ!! ఒక మంచి మనిషిగా మన్నించి వెళుతున్నా వాలుగు రోజుల్లో నీవక నిర్ణయానికి రావాలి. ఈ కిరణ్ కోపానికి బలికాకు. ఈ కిరణ్ కళ్ళు తెరిస్తే పచ్చనిచెట్లు సైతం మలమల మాడి మాడిపోవాల్సిందే. ఆలోచించుకో వస్తా! (పోవును)

(శిష్యుడు ప్రవేశం)

సరో : ఏమిటి శఠగోపురం ఇలా వచ్చావు?

శిష్య : మీరింకా ఇక్కడే ఉన్నారా? మీకూ ఆ కిరణ్‌గారికీ —

సరో : ఏం లేదు. ఇద్దరం స్నేహితులం. ఇంతకీ మీరెందుకొచ్చినట్లు!

శిష్య : వేనే .... వేనూ (మెలికలు తిరుగును)
సరో : ఏమిటండీ అలా మెలికలు తిరిగిపోతున్నారు ?
శిష్య : మీరే మీరే – పెద్దవాలూ నేను చిన్నవాడ్ని. మీతో మీతో – ఎలా ?
సరో : ఏంటా వెకిలినవ్వు ?
శిష్య : అప్పె ! ఏంలేదూ ! రామాలం ఊదృటానికొస్తుందే చంచలాచ్చి ! అంటే! ఆ మిడత ముఖం మీవాకి కూతురు చావముఖం చంచలాక్షి లేదూ !
సరో : అయితే !
శిష్య : ఆ చంచలాక్షిని నేను పేమిత్తున్నా....
సరో : అయితే నాన్నగారికి చెప్పి అక్షింతలు వేయించమంటారా !
శిష్య : మాపతిగారితోచే ! అయ్యబాబోయ్ ! అచ్చింతలు అవతలుంచి అదరగొడతారు పీపు ... నే వత్తా (పోబోవును)
సరో : ఏమిటి అప్పుడే పోతున్నారు !
శిష్య : మీ నాన్నగారికి తెలిస్తే నా పీపును సాపుచేసి ఇత్రీ చేస్తారు. (పారిపోవును)

(సరోజ నవ్వుకుంటూ ఉంటుంది. మదన్ ప్రవేశం
టైనాక్యులర్స్ ఉంటాయి చేతిలో)

మద : ఓ– అందాలరాశీ !
సరో : (మౌనం)
మద : సరోజా !
సరో : ఆఁ మీరా !
మద : నేనే !
సరో : ఏమిటి మదన్ ?
మద : ఈ మదనుడు ఎందుకొస్తాడో నీకు బాగా తెల్సునుకుంటాను.
సరో : నాకేం తెల్సు !

మద ; కాలేజీమేటును, నీ క్లాసుమేటునీ, అందులోనూ నీ బెంచీ వెనుక బెంచీవాడినీ – నా గురించి తెలియదా ? What a wander ?

సరో : మదన్ !

మద ; నీ పిలుపు మధురాతి మధురం ! నీ వలపు అమృత సమానం.

సరో ; ఏమిటా మాటలు ?

మద ; మాటలతోటి మరులుగొలిపే మగువ ప్రక్కనుంటే మాటలు – పాటలూ కాక ఇంకేముంటాయి. సరోజా ! నీ కలువ కళ్ళు ఎవరి కోసమో నిరీక్షిస్తున్నాయి. నా కోసమే కదూ ?

సరో ; మదన్ (కోపంగా)

మద ; ఆ పిలుపు నా మదిలో వలపు జల్లు కురిపించింది. కమ్మనైన నీ కైపు కౌగిలిలో కరిగిపోవాలనిపిస్తుంది. సరోజా నన్ను నీవు ప్రేమించుటలేదా ?

సరో : లేదు !

మద : ఆ మాట అనకు ! నిన్నే నా మదిలో పదిలంగా దాచుకున్నాను. నీ రూపాన్ని నా కళ్ళల్లో ఖైదీ చేశాను. నీ వలపు సామ్రాజ్యములో పరవశించాలనీ, నీ అధరాధర మధురాలను తనివితీరా త్రాగి ఈ లోకాన్నే మరచిపోవాలనిపిస్తుంది.

సరో : పగటికలలు గంటున్నావు.

మద ; పగటి కలలే వచ్చి నిజాలు కాలేవా ?

సరో ; అది కల్ల !

మద : కల్లకాదు !

సరో : మరి !

మద ; ఈ ప్రేమ పిపాసి నిర్మించుకున్న ఊహల ఊయల !

సరో ; అది శాశ్వతం కాదు.

మద ; అవుతుంది !

సరో : ఏంటి ?

మద : నిన్ను నేను పెండ్లాడతాను. నా మనన సామ్రాజ్యపు మహారాణివి నీవు, నా జీవన సౌధంలో వెలుగురేఖలు ప్రసరింపజేయు నా ఆశా జ్యోతివి!

సరో : ఆ జ్యోతి కొడగట్టి ఆరిపోతుంది.

మద : అందగా నేనుండి ఆరిపోకుండా చేస్తాను!

సరో : కామంతో కళ్ళుమూసుకుపోయి, కలలుగంటం మంచిదికాదు!

మద : కలల్నే నిజాలుగా మారుస్తాను!

సరో : అది నీ వల్లకాదు!

మద : ఔతుంది! మీ నాన్న నా మాట కాదనడు. మన పెండ్లి జరిగి తీరుతుంది. నీవు నా రాణివై నా హృదయంపై వాలిపోతావు.

సరో : నా శవంకూడా నీకు దక్కదు!

మద : అది డ్రామా డైలాగ్. నాటకాలాడే ప్రతి మనిషీ ఈ డైలాగ్‌ను బాగా చెప్తుంది. కానీ, మనం ఆడుతుంది నాటకంగాదు, నిజజీవితం. (దగ్గరగా పోబోవును)

సరో : జీవితం గాబట్టే దూరంగా పొమ్మంటున్నా!

మద : దూరంగా పోయేంత అవివేకిని గాను,

సరో : అయితే నేనే వెళతా!

మద : ఆగు!

సరో : ఎందుకు?

మద : సరోజా! మంచిగా నిన్ను అర్థిస్తున్న ఈ చీమడ్ని కరుణించు.

సరో : నేను దేవతను గాదు.

మద : దేవతవు! అందాల దేవతవు. నా యింటి దేవతవు.

సరో : మదన్! నన్నెందుకిలా హింసిస్తున్నావు? స్నేహితుడవని చను వుగా మాట్లాడితే ప్రేమ ప్రేమ అంటూ వెంటపడుతున్నావు. ఆ ప్రతాప్, కిరణ్‌లుకూడా ఇలాగే అన్నారు, మీరు ముగ్గురూ కలసి నన్ను నవ్వులపాలు చెయ్యాలనుకుంటున్నారుకదూ!

మద : ఛ! ఛ!

సరో : మరి ?

మద ; నా ప్రేమ రాజ్యానికి రాణిని చేస్తాను !

సరో ; మదన్ !

మద : సరోజా ! మంచిగా చెప్పాను వినిపించుకోలేదు, వెడుగానైనా నిన్ను నా దానిగా చేసుకుంటాను. ఇప్పుడు యిక్కడ ఎవరడ్డు వస్తారో చూస్తా. (పట్టుకోబోవును)

సరో ; ఛీ – నీచుడా ! దూరంగా పో !

మద ; ఎలా పోగలను !

సరో ; నన్ను పట్టుకోకు !

మద : (నవ్వుతూ సరోజను పట్టుకొనును)

సరో : ఛీ.... దుర్మార్గుడా వదులు....

మద ; (నవ్వును)

సరో ; వదులూ – వదులూ (పెనుగులాడుతూ ఉంటారు)

(బయటనుంచివిశ్వం ప్రవేశం. మదన్ కాలర్ పట్టుకొని లేపుతాడు)

విశ్వ : మదన్ ! (కోపంతో)

మద : ఎందుకలా అరుస్తావు ?

విశ్వ ; ఏం కూశావురా బ్రూట్ ! (కొట్టబోవును)

సరో ; విశ్వం (అడ్డుపోవును)

విశ్వ ; సరూ ! అడ్డు తప్పుకో ! ఒరే మదన్ మర్యాదగా చెప్తున్నా మంచిగా బ్రతకమని !

మద ; నీకంటె నీచంగా బ్రతకటలేదు.

విశ్వ ; ఔను ! ఒక అబలను ఒంటరిగా చూసి వెంటబడి వేధించటం నీతి గదూ....కన్నెపిల్లల్ని కన్నెతనాన్ని కాటువేయటం విజాయితీకదూ !

మద ; అది నా అలవాటు.

విశ్వ : ఆ అలవాటే పొరపాటంటున్నాను.

మద ; పొరపాటో గ్రహపాటో నాకు బాగా తెలుసు. సరోజమీద లేనిపోని కలలు పెంచుకోకు.

విశ్వ ; ఈ సరోజ నాది.

మద : కాదు.... సరోజ నాకు కాబోయ్యే భార్య.

సరో : కాదూ – కాదూ – కాదూ !

విశ్వ : వినిపించిందా సమాధానం ?

మద : ఈ సమాధానంతో నాకు ప్రమేయంలేదు, సరోజను ఎలా పెండ్లి చేసుకోవాలో నాకు బాగా తెలుసు. సరోజా! పెండ్లికూతురిగా ముస్తాబయి ఉండు. వచ్చి నీ మెడలో మంగళసూత్రం కడతాను.

విశ్వ : నిప్పుతో చలగాటమాడకు. కాలిపోతావ్ !

మద : అదీ చూస్తాన్ (విసురుగా పోవును)

సరో : విశ్వం....! (విశ్వం కౌగిలిలో వాలిపోయి ఏడుస్తుంది)

విశ్వ : సరూ.... (ఓదార్చును)

సరో : విశ్వం....

విశ్వ : సరూ.... ఏమిటీ కన్నీరు! ఎందుకు ఏడుస్తావు !

సరో : ప్రతాప్, కిరణ్, మదన్‌లు త్రాచుపాముల్లా పడగలు విప్పి నన్ను కాటువేయాలని కాచుకొని ఉన్నారు.

విశ్వ : ఆ త్రాచుపాములనే ఆడించే గారడీవాణ్ణి నేను – అయినా అవి త్రాచుపాములు కావు – వానపాములు.

సరో : నాకెందుకో భయంగా ఉంది.

విశ్వ : ఈ విశ్వం నీ ప్రక్కనున్నంతవరకూ ఏ శక్తీ నిన్ను తాకలేదు. ఏదీ – నవ్వు.... నవ్వు సరోజా !

సరో : (నవ్వింది)

విశ్వ : ఇలాగే ప్రతిక్షణం కిలకిల నవ్వులతో బిరబిర నడకలతో నెలరాణిలా ఉండాలి.

సరో : మరి నీవు కిలాడీ రాజావా ?

విశ్వ : ఈ కిలాడి రాజాకి ఈ చలాకీ రాణి హృదయరాణి కాబోతుంది.

సరో : ఈ కిలాడి రాజా కౌగిలిలో కరిగిపోతాను.

విశ్వ : ఈ చలాకీరాణి క్రీగంటి చూపులో కాపురముంటాను. నీ మధుర మకరందాన్ని నే తుమ్మెదనై త్రాగేస్తాను.

(అంటూ ముద్దుపెట్టుకోబోవును. సరోజా ప్రక్కకి తప్పుకుంది)

-; విశ్వం - సరోజల ప్రేమగీతం ;-

(పాట అయిపోయింది. సరోజ విశ్వం కౌగిలో వాలిపోయింది)

Song : పాలుపొంగే వయసే నీది -

సరో : విశ్వం ! మన పెండ్లికి, నాన్నగారు అంగీకరించారు !

విశ్వ : అలాగా (ముద్దుపెట్టుకోబోవును)

సరో : అబ్బా ! అంత తొందరైతే ఎలా ?

విశ్వ : అడ్వాన్సుగా ఒక ముద్దు పారెయ్యరాదూ !

సరో : అసలూ+అడ్వాన్సూ అన్నీ ఆ రోజే ఇస్తాలే మహారాజా !

విశ్వ : అప్పటిదాకా ఈ అందాల సుందరిని చూస్తూ ఉండాల్సిందేనా ?

సరో : తక్షణం వెళ్ళి అన్నయ్యతో మాట్లాడి మన పెండ్లికి ఏర్పాట్లు చేయండి ప్రియా !

విశ్వ : నిన్ను ఒక్క క్షణం వదలి వెళ్ళాలంటేనే స్వర్గంనుంచి నరకానికి వెళ్ళినట్లుగా ఉంది ఎలా వెళ్ళను ?

సరో : చిన్నపిల్లాడు పాపం ! ఊగాడుకుంటూ వెళ్ళండి !

విశ్వ : (నవ్వాడు)

సరో ; ఏంటి విశ్వం అలా నవ్వుతావు ! అన్నయ్య నీ కోస మొచ్చాడు ?

విశ్వ : ఎందుకట ?

సరో ; ఈ రోజు అన్నయ్య పట్నమెళ్ళాలంట !

విశ్వ : పట్నమా ! మరి మన పెండ్లి ?

సరో : ఔను మన పెండ్లి ? (ఇద్దరూ నవ్వుకున్నారు)
విశ్వం ఈ క్షణాలెంత మధురం !

విశ్వ : ఈ క్షణాలే మనకు జీవన స్మృతులుగా మిగిలేది ! ఈ చిలిపి చేష్టలే మన ప్రేమను పదిలం చేస్తాయి.

సరో : చిన్నపిల్లల్లాగా మన జీవితాలు ఇలాగే ఉంటే ఎంత బాగుండును.

విశ్వ : కలలు గనకు కమనీయ కల్ప శిల్ప సుందరీ !

సరో : (నవ్వింది ! ఇద్దరూ నవ్వారు కౌగిలింత)

— తెర —

రెండవ రంగం

అది ఒక దేవాలయం. దేవాలయంలో ఒక దేవుని విగ్రహం ఉండాలి. తలుపులు తెరవగానే దేవుడు కనిపించాలి. ఆలయ ప్రహరీ గోడలకు ఎర్రచారలు, తెల్లచారలు ఉంటాయి.

తెర లేచేసరికి దేవాలయం తలుపులు తెరచి ఉంటాయి. పూజారి ఉంటాడు. కొంతమంది గ్రామస్తులు పూజలు చేయిస్తుంటారు. పూజారి మంత్రాలు చెప్తున్నాడు. ఇంతలో బయటి నుండి రాజేంద్ర భూపతి, అతవి కుమార్తె సరోజ ప్రవేశిస్తారు. అంతకు ముందే అక్కడ దేవుడు (గుడ్డివాడు) ఉంటారు.

పూజా; పూజ ఎవరిపేర చేయించమంటారు.

సరో : మా అమ్మగారిపేర చేయండి ?

పూజా; మంత్రాలు....

(రాజేంద్ర భూపతి, సరోజ నమస్కరిస్తూ ఉంటారు. వచ్చిన భక్తులుకూడా రెండు లైన్లలో నిలబడి ఉంటారు. కొందరుమాత్రం ఉంటారు. పొయ్యేవారిని దేవుడు బిచ్చమడుగును. వారు ఒక అరటిపండు, కొబ్బరి ముక్కలు వాడికి యిచ్చి వెళుతుంటారు. సరోజ దేవునిపై ఒక పాట పాడును. భూపతికూడా పాడును.

Song No. 1

పాట అయిపోగానే పూజారి వారి వారి ఫలహారాలు ఇస్తాడు. హారతిపళ్ళెం చూపును. అందరూ కళ్ళకద్దుకుంటారు. శఠగోపురం పెడతాడు. కానుకలు ఇస్తారు. భక్తులు పోతోతుంటారు.

దేవు ; అయ్యా ? గుడ్డోణ్ణి బాబు ! ధర్మం పెయ్యండి బాబు.

(భక్తులు ప్రసాదంపెట్టి పోతూ ఉంటారు)

పూజా; భూపతిగారు ఈ రోజు దేవాలయం, ఈ ఆలయప్రాంగణం ఇంద్ర భవనంలా దేదీప్యమానంగా వెలిగిపోతూఉంది. ఇదంతా మీ దాన శీలతకు ప్రతిరూపమంటే నమ్మండి.

భూపతి;ఇందులో నా గొప్పతనమేముంది పూజారిగారు. అంతా ఆ దేవుని లీల ఎప్పుడు ఎవర్ని ఎలా పుట్టిస్తాడో, ఎవరిచేత ఏమేమి చేయిస్తాడో ఎవరికి తెలుసు. ఈ దినం ఈ దీపావళి పండుగ ఇంత వైభవంగా జరుగుతూ ఉందంటే ఆ దేవుడు మన మనసుల్లో కలిగించిన ప్రేరణే కారణం. ఆ దేవుని కృపలేకుండా మనం చెయ్యా చెయ్యలేం. చెయ్యలేమనుకున్నది. చెయ్యకుండా ఉండలేము.

పూజా: ముందెన్నడూ నేను కనీవినీ ఎరుగని కాంతితో దేవాలయం కనువిందు కల్గిస్తుంది. గ్రామ ప్రజలంతా మీ గొప్పతనాన్ని దాన గుణాన్ని మీ ఉదారబుద్ధికి జేజేలు పల్కుతున్నారంటే నమ్మండి.

సరో ; ఇది మా గొప్పతనంకాదు పూజారిగారు అంతా మా తాత ముత్తాతల చల్లని మనసుకు తార్కాణం.

పూజా: ఈ ఆలయాన్ని కట్టించింది మీ తాత దయానంద భూపతిగారు. మీ ముత్తాత ధర్మవీర భూపతి గారైనప్పటికి, ఈ ఆలయం ఆనాటి నుండి ఈనాటి వరకు పాడుపడకుండ ప్రతినిత్యం పూజలు పునస్కారాలు జరిపిస్తూ ప్రతిఏటా తిరునాళ్ళు చేయిస్తూ, నైవేద్యాలు జరిపిస్తున్న ఘనత మీకే దక్కాలి.

దేవు : ఎవరూ ? భూపతిగారు ? దండాలండెయ్య దండాలు.

భూప ; దండం నాకెందుకయ్యా ? ఆ దేవునికిపెట్టు. మన అందరిచేత పూజలందుకునే పూజనీయుడు దయామయుడు.

దేవు ; అందరి దేవుడు ఆయనే అయినా నా పాలిట దేవుడు మీరయ్యా.

భూప ; అది కేవలం నీ నమ్మకమే అన్నిటికీ ఆ సూత్రధారుడు ఆయనొక్కడే.

సరో : దేవుడూ ఇదిగో ప్రసారం.

(సరోజ ప్రసాదాన్ని దేవుడికి ఇచ్చింది)

దేవు : ఆ దేవుడు నిన్ను సల్లంగా నూత్తాడమ్మ.

పూజా; ఎంతో చల్లని మనస్సు ఈ దేవుడిది. కాని ఆ దేవుడెందుకు రాశాడో ఈడికి ఈ గుడ్డి బ్రతుకు.

దేవు ; ఆ దేవుడిదేముంది సోములోరూ ! అహంకారంతో కమ్మానిన్నూ కానక యదవపనులన్నీ సేత్తుంటే ఇది మంచిపద్ధతి కాదని కళ్ళు రెండూ కైలాసాని కెత్తకెళ్ళినాడు. కాని ఈ రోజు దీపాల పండుగ ఈ పండగనాడు దేవళాన్ని మా బెమ్మణంగా దిపాలతో అలంకరిం చారని ఊళ్ళో వాళ్ళంతా సూసి సెప్పుకుంటున్నారు. అళ్ళమాటలే ఇనగలుగు తన్నాగాని నా కళ్ళతో సూడలేకపోతున్నానయ్యా.

భూప ; బాధపడకు దేవుడు. మేము కళ్ళతో చూస్తుంటే నీవు మనసుతోటే చూచి మురిసిపోయే శక్తిని ఆ భగవంతుడు నీకు ప్రసాదిస్తాడు.

దేవు ; ఆ ఆశలతోటే బతుకుతుండానయ్యా (ప్రక్కకి వెళ్ళాడు)

భూప : (పూజారితో) ఆఁ ! పూజారుగారు. దేవుని కింకేమైనా కావాలా ?

పూజా; స్వామివారి అలంకరణకు కొత్తబట్టలు తెప్పించండి.

సరో : ఏ రంగులో తెప్పించమటారు.

పూజా; వెండి జరీతో తయారుచేసిన చిలుకపచ్చ రోజారంగు బట్టలు తెప్పించండి.

భూప ; సరే ! అలాగే ! మరేమైనా అవసరమొస్తే వెంటనే తెప్పించండి. డబ్బు నేను పంపుతాను. లేదానాకు తెలియజేస్తే నేనైనా తెప్పిస్తామ సరేనా.

పూజా; అంతకంటేనా భూపతిగారు.

భూప ; మేము వెళ్ళొస్తాము. ఈ రోజు భక్తులు ఎక్కువగా వస్తూఉంటారు. అలకరణ బాగాచేశారు. బంగారు నగలన్నీ స్వామివారికి అలం కరించారు. ఈ రోజు ఎక్కువ భక్తిశ్రద్ధలతో మీవు వ్యవహ రించాలి.

పూజా: అలాగేనండి.

భూప : జాగ్రత్త. పదమ్మా ! (సరోజా, భూపతి బయటికెళ్ళారు)

పూజా: (దేవుడితో) అరే దేవుడూ ! ఎలా ఉందిరా నీ పరిస్థితి

దేవు : ఏదోలే పోములోరు, మీ దయవల్ల ఇప్పటికి సల్లంగానే ఉండానయ్యా.

పూజా: తిండికేం కొరత లేదుగా ?

దేవు : ఆ దేవుడి దయవల్ల పిడికెడు అన్నం దొరుకుతుంది.

పూజా: పోనీలే. కోటివిద్యలు ఆ కూటి కొరకేగా.

దేవు : అంతేనండి.

పూజా: ఈ రోజు పండుగ గదా. అలా ముఖద్వారం ముందుకూర్చోరా. దారిన పొయ్యేవారు కూడా ధర్మం చేస్తారు.

దేవు : అదీ నిజమే బాబు (కర్ర, డబ్బా తీసుకుని బయటకెళ్ళాడు)

పూజా: రామా ! వీడినెందుకయ్యా గ్రుడ్డివాడిగా సృష్టించావు. నీకుతోడు కోసం రప్పించుకున్నారా స్వామీ !

(బయటినుంచి శిష్యుడు ప్రవేశం. రొప్పుతూ ఒంటినిండా చెమటలు పట్టి ఉన్నాయి. పిలక ఉంది. పిలకకి ఒక పువ్వు ఉంటుంది. నామాలు ఉంటాయి)

శిష్య : (ఆయాసంతో) గులు గులువుగాలు, గులువుగాలు.

పూజా: ఏంటిరా ? (ఆశ్చర్యంతో)

శిష్య : గులువుగాలూ.

పూజా: ఏమిటిరా ? ఈ ఆయాసమేమిటి ఈ చమటలుఏంటి.

శిష్య : గులువుగాలూ మరే !

పూజా: మరి !

శిష్య : మరి గులువుగారు మరిలేదూ –

పూజా: ఆ ! చెప్పి ఏడువు.

శిష్య : (ఏడుపు మొదలు పెడతాడు)

పూజా: ఏంటి మళ్ళీ ఏడుస్తావేరా ?

శిష్య : (ఇంకా పెద్దగా ఏడుస్తాడు)

పూజా: అరే శిష్యా. ఏం జరిగిందిరా చెప్పరా.

శిష్య ; మీలు ఏలవ మంతిలే.
పూజా; అదేనా ఏడుపు.
శిష్య : (ఏడుపు)
పూజా; ఆపరా బాబూ ఆపు.
శిష్య : (ఆపాడు)
పూజా: అసలు విషయం చెప్పరా.
శిష్య : అపలు ఇసయం గులువుగాలూ.
పూజా; ఆ ! అదే చెప్పు.
శిష్య : చెప్పులు నా దగ్గలలేవు గులువుగాలు.
పూజా; చెప్పు అంటే కాలి చెప్పులు కాదు. నీవు ఇంత చెమట పట్టేటట్టు పరిగెత్తటానికి కారణమేంటో తెలుపమని.
శిష్య ; అదా గులూ.
పూజా: అదే !
శిష్య : మలే గులువుగాలూ మీ ఇంటికాల ——
పూజా; (ఆదుర్దాతో) ఆ! మా ఇంటిదగ్గర ఏం జరిగింది ?
శిష్య : మీ ఇంటిదగ్గర గుల్లబండి గులాల్ సాయిబ్ ఉల్లా
పూజా; ఉన్నాడు.
శిష్య : ఆదే !
పూజా; ఆ వాడు ఏం చేశాడు త్వరగా చెప్పు.
శిష్య ; దాహమవుతుంది గులువుగాలూ- మంచినీలు కావాలి.
పూజా; ఇప్పుడు మంచి నీళ్ళెక్కడివిరా.
శిష్య!; అమ్మో దాహం దాహం.
పూజా; ఉండు తీర్థమన్నా తెస్తాను. (గుళ్ళోకెళ్ళి తీర్థంతెచ్చి ఇదిగో పట్టు)
శిష్య : (చెయ్యి పట్టాడు) పొయ్యి గులువుగారు.
పూజా; (తీర్థం పోశాడు, శిష్యుడు తాగాడు)
ఇక చెప్పరా ! ఆ గుర్రం బండి గులాల్ షాయిబ్ ఏం చేశాడు ?
శిష్య : వాలు మీ ఇంటిలోకివచ్చి.

పూజా: ఆ! వచ్చి.
శిష్య : అమ్మగారి నేసుకు పొయ్యాలు.
పూజా: ఆ! గులాబ్ సాయిబ్ ఇంట్లోకివచ్చి అమ్మగారి నేసుకపొయ్యే దేవిటిరా!
శిష్య : (ఆశ్చర్యం) ఏమో గులువుగాలూ.
పూజా; అర్థమయ్యేటట్లు చెప్పి సావురా.
శిష్య : గులాబ్ సాయిబ్ అమ్మగారిని ఆడి బండిలో ఏసుకుని మాలికెట్టు కాడికెళ్ళాడు.
పూజా; అదా! అమ్మగార్ని మార్కెట్టుకాడికి తీసుకెళ్ళాడా. (ఆశ్చర్యంతో) అయినా ఈ వేళప్పుడు మార్కెట్టు ఏమిటిరా!
శిష్య : తీర్థం గులువుగారు.
పూజా; పట్టూ (తీర్థం పోశాడు)
శిష్య : పొయ్యి!
పూజా; పట్టు.
శిష్య : పొయ్యి.
పూజా: ఆగరా తీర్థంకాస్త ఐపోతే మరలా భక్తులువస్తే వారికి ఏంపోసేది.
శిష్య : ఏదో ఒక తీర్థం పొయ్యి వాళ్ళు తాగుతాలు.
పూజా; గులాబ్ సాయిబ్ అమ్మగారు మార్కెట్టు ఏమిటిరా సరిగా చెప్పిసావు.
శిష్య : మారికెట్టు గొందిలో మీ అమ్మగారి సేయితులు ఇల్లు ఉంచిగద. ఆ గొందిలో అటునుంచి ఎల్లలారీ ఇటునుంచి నల్లలారీ వచ్చి గుద్దుకున్నాయి. అప్పులు గులాబ్ సాయిబ్ అమ్మగార్ని మార్కిత్తు దగ్గర వదిలి వచ్చాడు-
పూజా; ఓహో మార్కెట్టు దగ్గర దిగితే అక్కడనుండి నడిచి వెళుతుందిలే! ఈ విషయానికి నా ప్రాణం తీశావుగదరా వెధవా!
శిష్య : ఎదవ అంటే ఏంటి గులువుగారు
పూజా; నీ తాడుతెగ అని అర్థం.
శిష్య : అంటే ?

పూజా: ముండమోపి అని అర్థం.
శిష్యః : మరి మీ తాడెప్పుడు తెగింది.
పూజా: అరేయ్ (వద్దు)
శిష్యః : మీలెప్పుడు-ముండమోత్తాలు గులవు.
పూజా; అఘోరించావు. వెళ్ళు వెధవా! వెళ్ళు.
శిష్యః : కొత్తకండి గులువుగాలూ! కొట్టకండి. (పారిపోబోయాడు)

(బయటనుండి ధర్మరాజా ప్రవేశం)

పూజా: ఓ ధర్మరాజాగారు రండి. రండి.
ధర్మ : వస్తున్నా ! వస్తున్నా !
ధర్మ : ఈ అలంకరణ చేసిందెవరు ?
పూజా; అలంకరించింది నేనే ధర్మరాజాగారు.
ధర్మ : ఆ ! మీరు ఇంత సుందరంగా అలంకరించారా శెహభాష్ !
పూజా: ఇంతకి తమరిపేర పూజ చేయించమంటారా ?
ధర్మ ; నేనే వస్తూ కొబ్బరికాయ తేలేదు. పువ్వులు తేలేదు ఎలా ?
పూజా! అవి లేకపోయినా మీరు సరే అంటే సరిచేస్తాగా !
ధర్మ : అలా అయితే సరిచెయ్యి.
పూజా; పూజ మీ పేరనే చెయ్యమంటారా ?
ధర్మ : అలాగే చెయ్యి.

(పూజారి లోనికెళ్ళి పూజచేసి ప్రసాదంతో వచ్చి)

పూజా; ఇదిగో ప్రసాదం అందుకోండి !
ధర్మ : (అందుకున్నాడు)
పూజా: శటగోపురం పెట్టించుకోండి.
ధర్మ ; శటగోపురం పెట్టుటేగాని, పెట్టించుకోవడంగాని నా జీవితంలో లేదు. పూజారిగారు వెళ్ళొస్తాను.
పూజా; మంచిది.
ధర్మ : ఆఁ పూజారిగారు ఈ రోజా స్వామివారి నిండా బంగారు నగలే ఉన్నాయి, తలుపులు జాగ్రత్తగా వేయండి. దొంగల భయం మన ఊరిని పట్టి పీడిస్తుంది.

పూజా: దేవుడు సొమ్ము ఎవరు దొంగిలిస్తారు ? దొంగిలించినా వాడు బాగుపడడు.

ధర్మ : మన ముండాల్సిన జాగ్రత్తలో మనముందాం.

పూజా: అలాగేనండి. (ధర్మరాజు బయటి కెళ్ళాడు)

(బయటినుంచి శిష్యుడు ప్రవేశం)

శిష్య : గులువుగాలూ – గులువుగాలూ !

పూజా: పీడొక మొద్దు స్వరూపం.

శిష్య : ఏంతి గులువుగాలూ ముద్దు ప్వలూపమంతున్నారు.

పూజా: నిన్ను చూస్తుంటే ముద్దొస్తున్నావు అంటున్నాను.

శిష్య : ఔనౌను ! మా ఇంటిపక్క బాపనయ్యగారి బోడి ముసలమ్మకూడా ఇట్లాగే అంటుంది. ఆ మచ్చే పొయ్యా మొన్నలేదూ నన్ను సిలమాలోకి లమ్మన్నాలు.

పూజా: నిన్ను సినెమాలోకి లమ్మన్నాలు.

శిష్య : ఆ ! వానిశ్లీ పాత పాడాలంత, జయప్రదతో కులకాలంత జయ మాలినితో డాన్సు చెయ్యాలంత, జయచిత్తలతో ప్రేమ నటించా లంత నా పాతో పదిలమని మద్రాసునించి ఉత్తరాలు వచ్చినాయి.

పూజా: మరి నాతో చెప్పలేదే ?

శిష్య : ఇప్పులు చెప్పనా !

పూజా: అయితే సినిమాలోనికి పోతావా ?

శిష్య : నాకు పోవలనే వుంది. కాని మా అమ్మగారు వద్దన్నారు.

పూజా: మా ఆవిడా వద్దంది.

శిష్య : అవును.

పూజా: ఎందుకనిరా ?

శిష్య : నేను మదరాసు పోతే ఆమెకి పనిచేసెవాళ్ళు దొలకలంత.

పూజా: అంటే ?

శిష్య : అమ్మగాలు రోజా నా చేత పనిచేయించుకుంటుందిగా.

పూజా: నేనున్నాగా ఇంట్లో పని చెయ్యటానికి.

శిష్య : మీరు దేవుడి పూజమీదబడి అమ్మగారి పని సంగతి పట్టించుకోటం లేదంట, అందుకని నా జేత చేయించుకుంటుంది.

పూజా: ఆ పని సరిగా అఘోరించు.

శిష్య : మీకు తెలియదు గురువుగారు- మీరు ఇంట్లో లేనపుడు అమ్మగారు నా చేత....

పూజా: ఆ! అమ్మగారు ?

శిష్య : నాచేత బజారునుంచి కూరగాయలు, సరుకులు తెప్పించుకున్నారు.

పూజా: నా ప్రాణం తీశావుగదరా శిష్యా.

శిష్య : అప్పె నేన్ తియ్యలేదు గురువుగారు.

పూజా: అఘోరించావుగాని (దేవాలయంలోకెళ్ళి కొబ్బరి చిప్పలు తెచ్చి) ఇవి మన ఇంటికి తీసుకుపోరా.

శిష్య : మీరు ఇక్కడేం చేశారు.

పూజా: తర్వాత వస్తాను పద.

శిష్య : అమ్మగారు త్వరగా దగ్గరుండి తీసుకరమ్మన్నారు.

పూజా: ముఖద్వారం దగ్గర దేవుడున్నాడేమో చూడు.

శిష్య : (తొంగిచూచి) దేవుడా గురువుగారు పిలుస్తున్నారు.

దేవు : పిల్చారా సాములోరు.

పూజా: మేము ఇంటికెళ్ళుతున్నాము. ఇక్కడే పండుకుంటావా.

దేవు : అట్టాగేనయ్యా! ఇక్కడకాక ఇంకెక్కడ పండుకుంటా సోములోరు.

శిష్య : దయ్యాలు ఉండవా గురువుగారూ.

పూజా: దయ్యాలు లేవు భూతాలు లేవు పద జాగ్రత్త దేవుడూ!

దేవు : అట్టాగే సామి!

(పూజారి, శిష్యుడు బయటికెళ్లారు. దేవుడు ఆలయం ముందు పడుకొంటాడు. లైట్లు ఆరిపోయాయి. కిరణ్, మదన్‌లు ప్రవేశం. వారి చేతిలో టార్చిలైటు, ట్రిప్‌కేప్ ఉంటాయి. మదన్ టార్చి లైటు వేయును కిరణ్ దేవుని నగలు దొంగిలించును. ట్రిప్‌కేప్ క్రింద పడింది. దేవుడు నిద్రలేచి "ఎవరూ! ఎవరు – దొంగ

దొంగ" అని అరిచాడు. మదన్ దేవుడ్ని కొట్టాడు. దేవుడి తల పగిలింది. బ్రీఫ్‌కేస్‌తో మదన్, కిరణ్‌లు పారిపోవును. దేవుడు ఏడుస్తూ దేవుడూ! ఎవరో దొంగలు నా తల పగలగొట్టారయ్యా! అబ్బా! ఈ వేళప్పుడు నాతో పనేంటి సామీ! అబ్బా! నన్ను ఆ దొంగలు కొడుతూఉంటే చూస్తున్నావా దేవుడూ? ఏడుస్తూ ఉంటాడు. ఆ చీకటిలో___

LIGHTS ON

-: ఉదయం :-

(లైట్లు వెలిగేసరికి విశ్వం ఒడిలో తలపెట్టి గుడ్డిదేవుడు పడి ఉంటాడు. విశ్వం దేవుడి తలకి ఒక గుడ్డ కడుతున్నాడు. బయటి నుంచి పూజారి ప్రవేశం)

పూజా: విశ్వం ఏమిటది!

విశ్వ : దేవుడి తల పగలగొట్టారు.

పూజా: అంతటి మహా పాపులు ఎవరై ఉంటారు.

దేవు : ఆ(! సోములోరా దండాలు సామి.

(అదే సమయంలో ధర్మరాజు ప్రవేశం)

ధర్మ : అయ్యో, అయ్యోయ్యో దేవుణ్ని కొట్టిందెవరు పూజారిగారు. ఎవరికీ ఎలాంటి హానిచెయ్యని ఈ గ్రుడ్డివాడ్ని కొట్టిన మహా పాపాత్ము లెవరండీ.

పూజా: అదే అర్థంకాని ప్రశ్న.

ధర్మ : అదే విశ్వం. తలకి బాగా దెబ్బలు తగిలాయి.

విశ్వ : తలకి బాగానే దెబ్బలు తగిలాయి

ధర్మ : అమ్మో ఎంత ఘోరం. ఎంత ఘోరం. అసలు ఈ ముసలి ముండాకొడుకు ఎవరికి అడ్డు వచ్చాడాంట ఇతన్ని కొట్టడానికి.

పూజా: రాత్రి నేను ఇంటికి వెళ్ళేటప్పుడు ఇక్కడే పరుండి ఉన్నాడు. నేను గుడి తలుపువేసి జాగ్రత్త అని చెప్పి మరీవెళ్ళాను. ఇప్పుడు వచ్చేసరికి విశ్వం వడిలో పడిఉన్నాడు.

ధర్మ : అసలు ఎవరన్నా ఇతన్ని కొట్టారా ? లేక ఇతనే ఆ చీకటిలో కాలుజారి క్రిందపడి ఉంటాడా ?

విశ్వ : కాదు.

పూజా: మరి. . .

విశ్వ :కావాలనే ఈ దేవుడితల పగలగొట్టారు.

ధర్మ : విశ్వం !

విశ్వ : ఔను బాబాయ్. ఎవరో దుండగులు చేసినపని ఇది.

పూజా: బాగా మాట్లాడుతున్నాడా ?

విశ్వ : నేను వచ్చినప్పటినుంచి మాట్లాడటంలేదు.

(బయటినుంచి భూపతి పూజకొరకు వస్తాడు. పూజాద్రవ్యం వారి చేతిలో ఉంటుంది)

భూప : విశ్వం ! ఏమిటీ ఘోరం ? ఎవరు చేశారీపని.

(దేవుడి దగ్గరకెళ్ళి తట్టి) దేవుడూ ! దేవుడూ ! విశ్వం కొన్ని చన్నీళ్ళు అందుకోండి. విశ్వం నీళ్ళు తీసుకురావటానికి బయటికి వెళ్ళాడు)

భూప : పూజారిగారు అసలు ఏం జరిగింది ?

పూజా: నాకేం తెలియదు భూపతిగారు.

ధర్మ : తెలిసేదేముంది భూపతి ! ఎవరో మనుష్యులు, దుండగులు, పాపులు, నీచులు, నికృష్టులు దేవుడు తర్వాత దేవుడిలాంటి మన ఈ దేవుడి తల పగలగొట్టారు.

భూప : ఎవడా పాపులు. అసలు ఇతన్ని తల పగలగొట్టాల్సిన అవసరం ఎవరి కొచ్చింది. ఎందుకు వచ్చింది ? పూజారి మీరువెళ్ళి గుడి తలుపులు తెరవండిముందు.

పూజా: గుడి తలుపుల కేమండి విశేషంలాగున్నాయి.

భూప : ముందు తియ్యండి.

పూజా: (గుడి తలుపులు తియ్యబోతాడు)
విశ్వ: (నీటితో ప్రవేశం) ఇదిగో నీళ్ళు.
భూప: (నీళ్ళు దేవుడి ముఖంపై చల్లి) దేవుడు! దేవుడూ!
దేవు: (చిన్నగా పలుకుతూ) ఆఁ! ఆఁ! అబ్బా.
విశ్వ: దేవుడూ?
భూప: దేవుడూ! దేవుడూ!
దేవు: ఎవరు?
భూప: ఏమిటి దేవుడు. నేను ఇక్కడేవున్నా.
పూజా: (తలుపులు తెరచి పెద్దగా) అయ్యో అమ్మో ఇంకెక్కడి నగలురో భగవంతుడా అయ్యా భూపతిగారూ!
భూప: ఏమిటి పూజారి ఆ కేకలు?
పూజా: మన దేవుడి నగలు మొత్తం దోచుకుపోయారు బాబూ!
భూప:
విశ్వ: ఆఁ!
ధర్మ: ఏమిటి దేవుడు నగలు పొయ్యాయా?
పూజా: చిన్నగా అంటారేమిటి ధర్మరాజుగారు సర్వం దోచుకున్నారు. ధర్మరాజుగారు సర్వం దొచారు.
భూప: అలా అయితే ఆ నగలు దొంగిలించినది ఈ దేవుణ్ణి కొట్టింది ఒక దొంగ అయిఉండాలి.
పూజా: అయ్యో రామా! నీ వొంటిపై సొమ్ము కాజేసిన ఆ దుర్మార్గులెవరో నీకు తెలియదా స్వామి!
ధర్మ: రాతి బొమ్మతో మొరపెట్టుకుంటే లాభమేంటి పూజారిగారు. దొంగలెవరో దొరలెవరో తెల్సుకోవాలి వాళ్ళ అంతుచూడాలి.
విశ్వ: ఇకమీరు అరవకండి. (దేవుడితో) దేవుడూ!
దేవు: ఏమిటి బాబూ! వాళ్ళు అంటున్నది.
విశ్వ: మన దేవాలయంలో దొంగతనం జరిగింది.
దేవు: అంటే?
విశ్వ: దేవుడి నగలు దొంగిలించారు.

దేవు : ఆఁ! అలాగా! అట్టాగయితే వాడే వాడే వాడే నన్ను కొట్టింది.
విశ్వ : ఎవడు వాడు ?
దేవు : ఎట్టా చెప్పేది బాబూ! అడివి పుట్టానికి కళ్ళులేని కబోదిని.

(ఆఫీసర్ ప్రవేశించి)

ఆఫీ : దొంగతనం జరిగింది అంతేగా!
ధర్మ : ఓ ఆఫీసర్‌గారా! రండి రండి.
భూప : ఏంటి ఈ వేళప్పుడొచ్చారు.
ఆఫీ : ఇలా రావల్సివచ్చింది. ఈ దేవాలయంలో దొంగతనం జరిగినట్లు మా ఆఫీసుకు గంటక్రితం ఫోన్‌కాల్ వచ్చింది. ఫోన్ రాగానే నేను బయలుదేరి వచ్చాను.
భూప : ఆఁ!
విశ్వ : అంటే ఈ విషయం మాకంటే మీకే ముందుగా తెలిసిందన్నమాట.
ఆఫీ : మీకు తెలియదా!
ధర్మ : మేము ఉదయాన్నే పూజకు వచ్చేసరికి ఇతన్ని కొట్టి పడవేశాడు. తర్వాత పూజారి తలుపులు తెరచి చూసేసరికి నగలు దొంగిలించబడి ఉన్నాయి.
ఆఫీ : భూపతిగారు ఈ ముసలతనెవరు ?
భూప : ఇతనొక బిచ్చగాడు, గ్రుడ్డివాడు. ఈ ఆలయానికి వచ్చిన భక్తుల దగ్గర అడుక్కుని బ్రతుకుతూ రాత్రిళ్ళు ఇక్కడ పడిఉంటాడు.
ఆఫీ : ఇతని పేరు ?
విశ్వ : దేవుడు.
ఆఫీ : ఆ దే:పేరు.
ధర్మ : అసలు పేరు దేవయ్య.
భూప : అయితే గ్రామస్తులు అతన్ని దేవుడు దేవుడు అంటారు.
ఆఫీ : (దేవుడితో) దేవుడు దేవుడూ.
దేవు : ఎవరూ ?
ధర్మ : ఆయన ఈ ఆలయానికి గవర్నమెంట్ వారు పంపిన ఆఫీసరుగారు.
దేవు : అట్టాగా!

ఆఫీ : దేవుడు నిన్ను ఎప్పుడు కొట్టారు.

దేవు : రాత్రి 10 గంటలకి పూజారిగారు గుడి తలుపులేసి ఇంటికెళ్ళారు. నేను నిద్రపోయాను. నిద్రపట్టిన తర్వాత ఎవరో గుడి తలుపులు చప్పుడయింది. ఏదో ఒక పెట్టెలాంటిది దన్‌మని క్రిందపడింది. చప్పుడికి నేను ఎవరూఎవరూ అంటూ లేచాను. ఆ తర్వాత నాతలపై ఎవరో కర్రతోబాదారు. ఆ తర్వాత ఏమైందో నాకు తెలియదుబాబూ!

ధర్మ : ఇంత వ్యవహారం జరిగిందన్నమాట.

ఆఫీ : ఈ రోజు ఉదయం ఆలయం తలుపులు తీసి ఉన్నాయా మూసి ఉన్నాయా.

పూజా: నేను రాత్రి ఎలాగవేసి వెళ్ళానో, ఈ రోజు ఉదయం కూడా తాళం అలాగేఉంది. ఎలాంటి మార్పులేదు.

ఆఫీ : అంటే రాత్రి గుడితాళాలు ఎవరిదగ్గర ఉన్నాయి.

పూజా: నేను రాత్రి 10-20 నిముషాలకి భూపతిగారికి ఇచ్చినేను ఇంటి కెళ్ళిపోయాను.

ఆఫీ : తాళం పగలగొట్టలేదు. కాని దేవాలయంలోని ఆభరణాలు దొంగి లించబడ్డాయి. అంటే ఎవరిదగ్గర తాళాలు ఉన్నాయో వారికి ఇందులో కొంత సంబంధం ఉంటుంది.

భూప : ఆఫీసరుగారు.

ఆఫీ : నేనలా అన్నానని మీరు వేరేవిధంగా భావించకండి.

భూప : అంటే మీ ఉద్దేశ్యం.

ఆఫీ : నా ఉద్దేశ్యమేకాదు. ఈ విషయం ఎవరికి చెప్పినా అనేమాట ఇదే. నీవే ఈ ఆభరణాలు కాజేశావు. ఔనా!

భూప : హుం నా ఇంటిలో నేను దొంగతనమేమిటండీ. ఈ దేవాలయాన్ని కట్టించింది మా ముత్తాత. ఈ నగలు నాణ్యాలు, వజ్రవైఢూర్యాలు ఆవేనే దేవునికి సమర్పించింది. మా వంశం, మా ఇంటి ఇల వేల్పు ఈ దేవుడు. అలాంటి నా దేవుడిని నేనే మోసగించాల్సిన అవసరం నాకేంటి.

ఆఫీ : ఈ రోజుల్లో ఎవర్నినమ్మాలో ఎవర్ని నమ్మకూడదో తెలియడంలేదు. కాని ఇక్కడ జరిగిన పరిస్థితులనిబట్టి ఆలోచిస్తే ఈ దొంగతనానికీ నీకు తప్పక సంబంధం ఉందని గట్టిగా చెప్పవచ్చు. ఎందువల్ల నంటారా రాత్రి పూజారిగారు మీకు తాళాలు ఇచ్చారు. తలుపులు ఎట్టా వేశారో అట్టాగే ఉన్నాయి. ఆలయంలో దోపిడీ జరిగింది. అంటే నీ దగ్గర తాళంతో తీసి ఈ తలుపులు రావు కాబట్టి నీవే ఈ దొంగతనం చేశావు.

దేవు ; అయ్యా! ఆఫీసరుగారు ఆ ఒక్కమాట మాత్రం అవకండి. ఆ భూపతిగోరు మాత్రం ఇట్టాంటి పని చెయ్యరు. చెయ్యాల్సిన అవ సరంలేదు.

ఆఫీ ; నీకు కళ్ళు కనిపించవుగదా ఎలా చెప్పగలవు.

దేవు : నాకు కళ్ళు కనిపించకపోయినా ఆయనిగోరు మనసు సల్లనిది ఆయనగోరు ఈ పని చెయ్యరండి.

ఆఫీ ; ఈ కదంతా పనికిరాదు. ఆ చూడండి భూపతిగారు. ఇప్పుడే మీరు నగలు తీసుకుని రావాలి. తేకుంటే జైలుకి వెళ్ళాల్సి వస్తుంది. ఇప్పుడే ఈ ఆలయానికి మీకు ఎలాంటి సంబంధంలేదు. ఈ ఆల యానికి క్రొత్త ట్రస్టీ బోర్డును ఏర్పాటు చేస్తున్నాను.

విశ్వ ; ఇది అన్యాయం.

ఆఫీ ; న్యాయమో, అన్యాయమో నాకు తెల్పు.

విశ్వ ; ఏంతెల్పు నీకు ?

భూవ ; విశ్వం నీవు మాట్లాడకు.

విశ్వ ; ఎలా మాట్లాడకుండా ఉండేది మామయ్యా. దేవుడిలాంటి మీమీద అబాండం వేస్తుంటే అభంశుభం తెలియని మీకు ఇలాంటి దుర్మా ర్గాన్ని అంటగడుతుంటే ఎలా మాట్లాడకుండా ఉండమంటావు.

ధర్మ : అరే! విశ్వం ఏంటి నీవు అంటుంది. వారెవరనుకుంటున్నావు. గవర్నమెంటు ప్రతినిధి. వారినే తూలనాడుతావా? అసలు మనిక్కడమండి వెళ్ళిపో.

విశ్వ : హు! న్యాయం చెప్పే వాడంటే అన్యాయానికి భయం —! వెలుగునుచూస్తే చీకటికి భయం. ధర్మాన్ని ఆచరించే వాడంటే మీకు భయం. సరే అలాగే వెళతాను. ఇక సాగించండి మీ అరాచకాలు, అన్యాయాలు. (గ్రుడ్డివాడ్ని ఎత్తుకుని పోయాడు)

(S. I. ప్రవేశం)

ఆఫీ ; రండి ఇన్‌స్పెక్టరుగారు.

S.I. ; ఎవరు దొంగలు ?

ధర్మ : అది తెలుసుకోవటానికే కదండి మీరు వచ్చింది.

ఆఫీ ; S. I. గారు రాత్రి పూజారి 10 గంటలకు గుడికి తాళాలువేసి ఈ భూపతిగారికి ఇచ్చారట. రాత్రి గుడిలో దొంగతనం జరిగింది.

S. I : దొంగ ఎవరు ?

ఆఫీ ; అదే మీరు తేల్చాలి. గుడి తలుపులు మూసినవి మూసినట్లుగానే ఉన్నాయి. దేవాలయంలో దేవుని సొమ్ములు దొంగిలించారు. ఎవరు చేసిఉంటారో.

S. I ; తాళాలు ఎవరి దగ్గరఉంటే వారే ?

ఆఫీ : తాళాలు ఇతని దగ్గరేఉన్నాయి. ఇతన్ని అరెస్టు చెయ్యండి.

S. I ; ఏయ్ 116

116 ; Yes Sir.

S. I ; అరెస్ట్ హిం.

భూప ; హు ఇప్పుడిక్కడ అధర్మానికి అధికారమిచ్చిన అన్యాయానికి ఆసన మేసినా అవి శాశ్వతంకావు. ఏదో ఒకనాడు ధర్మరథం కదలకపోదు. ఆనాడు ఈఅధర్మం ధర్మరథచక్రాలక్రిందనలిగి, నశించిపోకమానవు. నిండు పున్నమినాటి పండువెన్నెల లాంటిది న్యాయం. అమావాశ్య అర్ధరాత్రినాటి కటిక చీకటి లాంటిది అన్యాయం. నిండుపున్నమి పండువెన్నెల రాకపోదు. కటిక చీకటిలాంటి అన్యాయం అంతం కాకమానదు. న్యాయాన్ని బంధించే శక్తిమీకుంటే ధర్మాన్ని దగా చేసి కటకటాల వెనుక ఖైదీ చేసే కలేజా మీకుంటే సత్యానికి సంకెళ్ళు వేసే సత్తా మీకుంటే ఇప్పుడే ఇక్కడే ఈ దేవుని ఎదుటే నన్ను బంధించండి.

S. I ; సార్ ! (జంకుగా ఆఫీసర్ వైపు చూశాడు)

ఆఫీ ; చూస్తారేం ఇన్ స్పెక్టర్, వారిని అరెస్ట్ చేయండి. ధర్మరాజుగారు మీరు ఈ రోజునుంచి ట్రస్టీబోర్డు ప్రసిడెంటు పదవికి అర్హులు. నేను అధికారయుతంగా మిమ్మల్ని నియమిస్తున్నాను. దీనికి సంబంధించిన ఫైల్స్ అన్నీ త్వరలోనే మీకు ఇస్తాం. మిగతా విషయాలు తర్వాత మాట్లాడుతాను.

ధర్మ ; మహా ప్రసాదంగా భావించి నా శాయశక్తులా ఆలయాభివృద్ధికి పాటు పడతాను. నిత్యనైవేద్యం, పూజలు, పునస్కారాలు క్రమం తప్పక జరిపిస్తాము.

ఆఫీ ; ఇన్ స్పెక్టర్ ప్రొసీడ్ ఆన్ !

S. I ; 118 అరెస్ట్ హిం !

(పోలీసు భూపతిని అరెస్ట్ చేసి తీసుకుపోవును. తరువాత ఆఫీసర్, ధర్మరాజు బయటికి, పూజారి దేవాలయంలోకి పోవును.

(బయటనుంచి సరోజ పరిగెత్తుకుంటూ వచ్చింది)

సరో ; పూజారిగారు ! పూజారిగారూ ! !

పూజా; (వచ్చి) ఊ ! నువ్వా ! ఏంటి ఎందుకొచ్చావు. ఏ ముఖం పెట్టు కొని వచ్చావ్ ? ఎంతైనా ఆ స్వామి ద్రోహి కుమార్తెవేగా !

(విశ్వం ప్రవేశించి మొదటి ద్వారం దగ్గర ఉన్నాడు)

సరో : పూజారిగారు !

పూజా; ఏమిటమ్మా ! అంత ఆశ్చర్యంగా ఉందా ?

సరో ; మా నాన్నగారిని .... మా నాన్నగారిని పోలీసులు జైలుకి తీసు కెళ్ళారా !

పూజా; తీసుకెళ్ళారు !

సరో ; ఎందుకు ? మా నాన్నగారేం చేశారు ?

పూజా: దొంగతనం !

సరో : ఆఁ ! లేదు. లేదు. (ఏడుస్తూ) మా నాన్నగారు దొంగతనం చెయ్య లేదు. చెయ్యరు; చెయ్యవల్సిన అవసరంలేదు.

పూజా: ఇదేం చిల్లర మల్లర దొంగతనంకాదు. రెండు లక్షలు విలువచేసే దేవుని నగల్ని రాత్రికి రాత్రే అపహరించారు.

సరో: పూజారిగారూ! మా నాన్న దొంగా? మా నాన్న స్వామిద్రోహా? మా నాన్న దుర్మార్గుడా? హుం. ఒకానొకరోజు మీనోటితోటి భూపతి గారు దైవస్వరూపులు, పుణ్యాత్ములు, ధర్మదాతలు, నీతివంతులు అని ఇంకా ఇంకా పొగిడారే అవన్నీ కేవలం ముఖస్తుతి మాటలేనా? మీ మూడవ కొడుక్కి జబ్బుచేసి ఈ క్షణమో మరుక్షణంలోనో చచ్చిపోయే స్థితిలో మీరు భోరున ఏడుస్తూ మా నాన్నగారి కాళ్ళపై బడి నా కొడుకుని బ్రతికించండి బాబూ! వాడికి ఆపరేషన్ చెయ్యాల౦ట. అది చేస్తేనే వాడు బ్రతుకుతాడు. లేకుంటే నాకు దక్కడు. ఆపరేషన్‌కి 4 వేలరూపాయలు ఖర్చు అవుతాయి. నా చేతిలో చిల్లిగవ్వ లేదు. ఇప్పుడు నన్నేంచెయ్యమంటారూ అని అల్లాడి పోతున్న నిన్ను ఓదార్చి నీ కొడుకుని పట్నం తీసుకెళ్ళి 5 వేలు ఖర్చుపెట్టి ఆపరేషన్ చేయించి నీ కొడుకుని కాపాడిన ధర్మాత్ముడు ఈ రోజు స్వామిద్రోహా? దుర్మార్గుడా?

పూజా: అది ఆ నాటిమాట. ఇది ఈనాటి మాట. కాలంకొద్దీ మనుషులు కూడా మారాలి.

సరో: ఆఁ! పూజారిగారు మీరేనా ఈ మాటలంటుంది. నిత్య దైవారాధకులు, నిష్ఠాగరిష్ఠులైన మీరా ఈ మాటలు అంటుంది.

పూజా: ఏమంటున్నావమ్మా ఉన్నమాటే అన్నాను. మీ నాన్న దొంగఅని.

సరో: కాదు. కాదు మా నాన్న దొంగకాదు. మీరందరూ అబద్ధమాడుతున్నారు. ఏదో కుట్రపన్ని మా నాన్నగార్ని జైలుకి పంపారు. మా నాన్న దొంగకాదు. (దేవునితో) స్వామి మా నాన్నగారు దొంగా? మీ నగల్ని మా నాన్నగారు దొంగిలించారా? చెప్పు స్వామి! వీళ్ళందరూ ఒక్కటై ఏమీ తెలియని మా నాన్నగార్ని జైలుకి పంపారు. నీకు పక్షపాత బుద్ధిలేదు. నువ్వన్నా నిజం చెప్పు దేవుడూ హుం. నిజం చెప్పు. (ఏడుపు)

విశ్వ : ఆ దేవుడు నీ గోడు వినడు సరోజా! (ప్రశాంతంగా)
సరో : ఆఁ విశ్వం! ఎందుకని ?
విశ్వ : పెద్దవారిచేతిలో కీలుబొమ్మ ఈ దేవుడు. పెద్దల దయాదాక్షిణ్యంపై బ్రతుకుతున్నాడు మీ దేవుడు. వారికి లాభంగా ఉంటే ఈ దేవుడ్ని ఊరేగిస్తారు. కష్టంగా ఉంటే కటికచీకటికోణాల్లో ఖైదీ చేస్తారు. అలాంటి ఈ కీలుబొమ్మ నీ కష్టాలను కడతేర్చలేదు.
సరో : విశ్వం! ఏంటీ ఘోరం ?
విశ్వ : ఇది ఘోరంకాదు సరోజా! న్యాయాన్ని అన్యాయం జయించింది. సత్యానికి అసత్యం సమాధికట్టి, ఆ సమాధిపైన అసత్యం పునాదులు నిర్మించుకుంటుంది. ధర్మాన్ని అధర్మం అదఃపాతాళానికి త్రొక్కేసింది. అధర్మం తనదే రాజ్యమంటుంది.
సరో : ఈ అధర్మరాజ్యం అంతం కాదా విశ్వం ?
విశ్వ : ఆ సంగతి దైవాంశసంభూతులూ, సత్యసంధులూ ఐన ఈ పూజారి గారినే అడగండి తెలుస్తుంది.
సరో : పూజారిగారు! అధర్మానికి అంతంలేదా ?
పూజా : దొంగని దొంగా అంటే ఒప్పుకుంటారా ?
విశ్వ : ఈ పూజారిగారు నీ ప్రశ్నకి తెల్లముఖం వేశారు. అన్యాయాన్ని పట్టుకుని ఓ అన్యాయం నీకు అంతం లేదాఅంటే అదేం చెప్తుంది!
పూజా : విశ్వంగారు మాటలు జాగ్రత్తగా రానివ్వండి. మీ బాబాయి ధర్మరాజుగార్ని చూసి ఊరుకుంటున్నాను.
విశ్వ : హుం! ఆయనొక ధర్మమూర్తి; ఇతనొక న్యాయమూర్తి. ఇద్దరూ ఇద్దరే తోడుదొంగలు. మీపీ ఒక బ్రతుకులేనా! పద సరోజా! ఇంటికి పోదాం. (లాక్కు వెళ్ళాడు)
పూజా : (దేవునితో) రామ రామ! ఎంత అపచారం ఎంత అపచారం. నిత్యం నీ నామం జపం చేయుచున్న నన్నే వీడు కారు కూతలు కూస్తున్నాడు రామా—

మూడవ రంగం

ధర్మరాజుగారి విలాస (రహస్య) భవనము. గదికి మూడు ద్వారాలు ఉంటాయి. సోఫాసెట్ ఒకటి. టేబుల్ దానిపై టెల్లీ ఫోన్, News papers ఉంటాయి. తెర లేచేసరికి ధర్మరాజు, ప్రతాప్, కిరణ్, మదన్, S.I ఎండోమెంట్ ఆఫీసర్ బ్రాందీ త్రాగుతూ ఒక్కసారి అందరూ నవ్వుతారు. తెర లేచింది —

ధర్మ : (లేచి) సహృదయులు, గౌరవనీయులైన ఎండోమెంట్ ఆఫీసర్ అంకుపక్షిగారు ఇప్పుడు మనగ్రామ రామాలయముయొక్క నూతన మరియు ప్రప్రథమ ట్రస్టీబోర్డును నిర్ణయిస్తారు.

(ధర్మరాజు కూర్చుంటాడు – ఆఫీసర్ లేస్తాడు)

ఆఫీ : (మైకంలో) నా....మస్కారం. నా పేరు అంకుపక్షి, మా నాన్న పేరు కుంకపక్షి, మా తాత పేరు శంకుపక్షి, మా ముత్తాత....

ధర్మ : మీ వంశవృక్షం కాదండీ మిమ్మల్ని చెప్పమంది. ట్రస్టీబోర్డును నిర్ణయించండి.

ఆఫీ : కరెక్ట్ ! మీ ఊరి భీమాలయానికి....

ప్రతా : సార్ ! భీమాలయం కాదండీ రామాలయం.

ఆఫీ : కరెక్ట్ ! కరెక్ట్ !! భీమాలయం కాదు, రామాలయానికి ట్రస్టీబోర్డును నిర్ణయించాలి, అలాగే నియమిస్తాను, మిష్టర్ ప్రతాప్, మిష్టర్ కిరణ్, మిష్టర్ మదన్, మిషర్స్ అగ్గీశ్వరరావు.... సారీ అగ్గి రాముడు, పిడుగురాముడు సభ్యులు. వీరందరికీ మిష్టర్ ధర్మరాజు ప్రెసిడెంట్.

(అందరూ చప్పట్లు చరుస్తారు)

ఇప్పుడు భీమాలయం, సారీ రామాలయం ట్రస్టీబోర్డు ప్రెసిడెంట్ శ్రీశ్రీశ్రీ ధర్మరాజుగారు మాట్లాడతారు.

(ఆఫీసర్ కూర్చుండును. ధర్మరాజు లేస్తాడు)

ధర్మ : నన్ను రామాలయం ట్రస్టీబోర్డు ప్రెసిడెంటుగా ఎన్నుకున్న ఈ శుభసమయాన కనువిందుగొలిపే ఒక డాన్స్.
కామినీ ! కామినీ !!

(డాన్సర్ వచ్చింది)

కామినీ ! నీ పాటతో, ఆటతో మమ్మల్ని రంజింపజెయ్యి !

(కామినీ డాన్స్ చేస్తూ పాట పాడును)

Song No. 2

(డాన్స్ అయిపోయింది – కామిని వెళ్ళింది)

ఆఫీ : మిష్టర్ ధర్మరాజ్ ! మీ ఆతిథ్యం మరవలేనిది, మరపురానిది ! బోర్డుకు సంబంధించిన కాగితాలన్నీ తయారుచేయించి పంపుతాను. ఇక మేము వెళ్ళివస్తాము.

S. I ; ఎప్పుడైనా అవసరమొస్తే నాకు తెలియజేయండి. రెక్కలు కట్టు కొని వాల్తాను.

ధర్మ : థాంక్స్ !

ఆఫీ ;
S. I ; గుడ్‌బై ! వెళ్ళొస్తాం (వెళ్లారు)

ధర్మ ; My dear Young Men ! మనము అనుకున్న కార్యం నెర వేరింది. ఇందులో మనమందరం ఎంతో ఓర్పుతో నేర్పుతో ప్రవ ర్తించి, అధికారాన్ని చేజిక్కించుకున్నాము, ఇక మనం భవిష్య త్తుకు బాటలు వెయ్యాలి....

కిర : బాస్ ! హాస్పిటల్‌లో జేర్చిన దేవుడు బ్రతికాడా వైకుంఠ యాత్ర చేశాడా !

ధర్మ : ఔను ! ఆ దేవుడు ఇంకా బ్రతికే ఉన్నాడు. వాడ్ని ఎలాగైనా ఈ లోకంనుంచి పంపాలి. లేకుంటే వాడిసాక్ష్యంతో కేసు మరొక మలుపు తిరుగుద్ది.

మధ : ఊలోగా అతన్ని కసక్ (చంపాలని సైగ)

ధర్మ : ఇప్పుడు వాడు గవర్నమెంటు ఆస్పెటల్‌లో ఉన్నాడు. అతన్ని చంపాలంటె. మన ప్రతాప్ ఒక్కడే సమర్ధుడు – మిష్టర్ ప్రతాప్.

ప్రతా : Yes Bass.

ధర్మ : ఈ పనిని నీవు తప్ప మరెవరూ చెయ్యలేరు.

ప్రతా : నా చాకు చురుకుదనం చూపిస్తా. రెండు క్షణాల్లో ఆ హాస్పిటల్‌లో దేవుణ్ని పై దేవుడి దగ్గరకి పంపుతాను.

ధర్మ : Well Say. నీవు అంతటి సమర్ధుడవే.

కిర : తలలతో Foot Ball ఆడే మన ప్రతాప్ ఈ పనిని చిటికెలో పక్సెస్ చేస్తాడు.

మద : గజదొంగల్ని గజగజలాడించిన హైదర్‌జంగ్‌ను అల్లా దగ్గరకి అంపిన నీకు గుడ్డిదేవుడ్ని చంపటం ఒక లెక్కా !

ప్రతా : మీకు నాపై ఉన్న అభిమానానికి కృతజ్ఞుడ్ని.

ధర్మ : ప్రతాప్ ! నీవు M. L. A. ఏకాంబరం దగ్గర తెచ్చిన 50 వేలు ఎక్కడ ఉంచావు ?

ప్రతా : ఏకాంబరం 50 వేలు ఇవ్వలేదు బాస్, 30 వేలు మాత్రమే ఇచ్చాడు. అందుకని వాడు దొంగతనంగా ఇతర రాష్ట్రానికి ఎగుమతి చేస్తున్న రెండు లారీల గంధపు చెక్కను దారికాచి మన రహస్య గోడౌన్సులో దింపించాను. దాన్ని ప్రమాదంగా పుకారు పుట్టించాను. ఈ విషయం యాక్సిడెంటు జరిగినట్లు నిన్నటి అన్ని వార్తా పత్రికల్లోను వేయించాను.

ధర్మ : యక్సలెంట్ మై డియర్ బాయ్. అలా ఉండాలి పనిచేస్తే. 30 వేలెక్కడ ?

ప్రతా : తీసుకొచ్చాను బాస్. (బాక్స్ ఇచ్చాడు)

ధర్మ : కిరణ్ ! మదన్ ! నిన్న రాత్రి మీరు దేవాలయం నుంచి తెచ్చిన నగలెక్కడ ?

మద : తెచ్చాము బాస్ !

కిర : ఇవిగో బాస్. (బాక్స్ తెరచి ఇచ్చాడు)

ధర్మ : హహహ ! ఎన్నాళ్ళకు మన కలలు ఫలించాయి. భారతదేశంలోనే కాక ప్రపంచంలోనే ఇంతటి హారంలేదు. దీనివెల అమూల్యం.

మద : మరో రెండువజ్రాల హారాలున్నాయి. బాస్ మనదేశంలో అలాంటి వజ్రాలు దొరకవు ఈ రహస్యం మరొకరికి తెలియకూడదు. తెలిస్తే వీటిని దొంగిలించినందుకు మనకు ఉరిశిక్ష తప్పదు.

కిర : వీటిని ఎంతో రహస్యంగా అమ్మాలి బాస్.

మద : ఇంతటి విలువైన ఆభరణాల్ని కొనే శెటియర్లు మనదేశంలో లేరు బాస్ !

కిర : మన దేశంలో అమ్మితే ఏదో ఒకరోజు ఈ విషయం బయటపడక మానదు.

మద : మన ప్రాణాలకి ముప్పు రాకమానదు.

ప్రతా : మదన్ ! ఇంత పిరికివాళ్ళమా మనం ! అలా అయితే ఈ పనికి స్వస్తిచెప్పి చేవజచ్చిన చెపలమ్మల్లా కూర్చుంటే మంచిది.

కిర : ప్రతాప్ !

ప్రతా : నేను చెప్పేది నిజం కిరణ్ ! మనం దొంగతనం చేస్తున్నాం, హత్యలు చేస్తున్నాం. ఇన్ని అన్యాయాలు చేసికూడా సంఘంలో మంచి పరువు ప్రతిష్టలతో గౌరవంగా బ్రతుకుతున్నాం. కారణం మనం ఎంతో ధైర్యంతో ఇవన్ని చేసి ప్రజల్ని, ప్రభుత్వాన్ని మోసగిస్తున్నాం.

మద : కానీ, అవి అన్నీ ఒకఎత్తు. ఈ నగలు అమ్మకం ఒక ఎత్తు.

ధర్మ : ఎందుకని ?

కిర : వీటికి ప్రపంచ మార్కెట్టులో మంచి గిరాకీ ఉంది. వీటిని విదేశీయులకే అమ్మాలి.

మద : అలాచేస్తె మనకి ఎలాంటి భయం ఉండదు.

ప్రతా : ఆ భయం అనే పదాన్నె మర్చిపొమ్మంటున్నా.

మద : ప్రతాప్ ! మనం ఎంతో బలం, ధైర్యంగలవారిమైనా చట్టానికి తల

ధర్మ : చట్టం. ఎక్కడుంది చట్టం? ధనవంతుల బలవంతుల చెప్పుల కింద తేలులా గిలగిలా కొట్టుకుంటుంది చట్టం. ఈ గ్రామానికి ప్రెసిడెంటుని నేను. ఈ రోజునుంచి రామాలయానికి ట్రస్టీబోర్డు ప్రెసిడెంటుని, మనమందరం ఐక్యతగా ఉంటె ఈ గ్రామాన్నే గజగజలాడించగలం.

ప్రతా : బాస్! రామాలయానికి ఆస్తి ఎంతవుంది?

ధర్మ : 60 ఎకరాల భూమి దేవుని మాన్యంక్రింద ఉంది.

కిర : అది మొట్టమొదట ఆ భూమి ఎవరిది?

ధర్మ : భూపతి తాతగారు దేవునికి దానమిచ్చారు మాన్యంక్రింద.

మద : దానిపై సంవత్సరానికి ఆదాయమెంత?

ధర్మ : దానిపై ఒకటిన్నర లక్ష రూపాయలు వస్తుంది!

కిర : ఆలయంపై ఖర్చు ఎంత ఉంటుంది?

ధర్మ : భూపతి ప్రతి సంవత్సరం తిరునాళ్ళని, తీర్థాలని జరిపించి లక్ష రూపాయలు ఖర్చుపెట్టేవాడు.

మద : లక్ష రూపాయలే!

ప్రతా : సంవత్సరంలో కనీసం రెండుసార్లయినా అన్నదానం చేయించేవాడు.

మద : ఇక తిరునాళ్ళు జరిపిస్తూ ఉంటే?

కిర : అత్త సొమ్ము అల్లుడు దానం.

ధర్మ : అత్త సొమ్ము అల్లుడి దానమేముంది కిరణ్. ఆ ఆస్తి అంతా భూపతి వంశంవారిదే. ఆ దేవాలయం కట్టించిందికూడా వారే.

(ఫోన్ మ్రోగింది. ధర్మరాజు రిసీవర్ అందుకొని)

ధర్మ : హల్లో! ఆఁ! ఏంటీ విశేషం? ఆఁ! పంపించమంటారా? ఓ. కె. (రిసీవర్ పెట్టి) మిష్టర్ ప్రతాప్! నీవు వెంటనే మార్వాడీ మల్లిక్‌గారి ఇంటికెళ్ళి రావాలి.

ప్రతా : కారు తీసుకెళ్ళమంటారా?

ధర్మ : కారే కాదు, అన్ని హంగామాలతో వెళ్ళు! అసలే వాడు జిత్తులమారి నక్క జాగ్రత్త!

ప్రతా : (నవ్వి) ఇలాంటి జిత్తులమారి నక్కల్ని చుక్కలు చూపుతూ చిక్కుల్లో పెట్టి ముక్కలు ముక్కలు చేసి కాకులకూ గ్రద్ధలకీ ఎగురవేస్తాడు. ఈ ప్రతాప్ నవ్వితే నలుదిక్కులూ కంపించి పోతాయి. నా పేరు వింటేనే పెద్దపులులు పిల్లిపిల్లల్లాగా తోకాడిస్తూ సలాంచేసి గులాములవుతాయి. కనుచూపుమేరలో నా కత్తికి ఎదురు లేదు. ఎదురువున్నా, వాడ్ని కైమా చేసి కైలాసానికి పంపిస్తా. ఒకవేళ ఆ మల్లిక్‌గారు మంచిగా పిలిచి వంచన చేయాలని తలిస్తే వాడ్నీ, వాడి మనుషుల్నీ తలలు తమాషాగా తప్పించి నా తడాకా చూపిస్తా.

ధర్మ : మంచిది ! త్వరగా వెళ్ళు. (ప్రతాప్ వెళ్లాడు)

మద :
కిర : (నగల్ని చూపుతూ) ఇవి మా పగ సాధింపుకు ప్రతిరూపాలు !

ధర్మ : అంటే ?

మద : (నవ్వి) ఈనాటితో నా పగ చల్లారింది. క్షణక్షణం ఈ క్షణంకోసం నిరీక్షణ చేశాను పగ ప్రతీకారాలతో భగ్గు భగ్గుమండే నా గుండెల్ని బండగా చేసుకొని మొండిగా బ్రతికాను బాస్ !

కిర : నేనూ ఈ క్షణంకోసం తీక్షణంగా ప్రయత్నించాను. నా గుండెల్లో వేయి సుడిగుండాలు సుడులు తిరుగుచున్నా నాలోనే అణచుకుంటూ కారే కన్నీటికి కంటిలోనే కట్టవేసి, ఇష్టం లేకపోయినా కష్టంగా బ్రతికాను. ఎందుకోసమో తెలుసా బాస్ ! ఈ రోజుకోసమే.

ధర్మ : అంటే ?

మద : అప్పుడే మర్చిపోయారా బాస్ ఆ కాళరాత్రిని.

కిర : అప్పుడే మర్చిపోయారా బాస్ ఆ రాక్షస ఘడియల్ని.

మద : ఎంతో సంతోషంతో పండుగ చేసుకొని, కష్టాల్ని కనుచూపుమేరలో పారద్రోలి, హాయిగా విశ్రాంతిగా విద్రిస్తున్న మా నాన్నని పొట్టన బెట్టుకున్న ఆ నరరూపరాక్షసుడ్ని జైలుకి పంపి నా పగ చల్లార్చుకున్నాను.

కిర ; అభం శుభం తెలియని నా తండ్రిపై అభాండంమోపి అన్యాయంగా అక్రమంగా, అమానుషంగా మండే మంటల్లోకి త్రోయించిన మిత్ర ద్రోహి ఆ భూపతి. ఈ రోజు కటకటాల వెనుక ఖైదీ! హ హ హ మంచినిపెంచే మహాత్ముడా ! దాన ధర్మాలుచేసే ధర్మదాత అట....

ధర్మ: (నవ్వి) ఛేష్ ! ఎప్పుడో జరిగిన హత్యల్ని దోసీడీలనూ మీరింకా గుర్తుంచుకుని పగ సాధిస్తున్నారంటే నాకూ మీలాంటి ఒక కొడుకు ఉంటే ఎంతబాగుండునో అనిపిస్తుంది.

మద ; మా నాన్న నెత్తురు మడుగులో గిలగిలా కొట్టుకుంటూఉన్న ఆ దృశ్యం ఇంకా నా కళ్ళలో మెదులుతూనేఉంది. ఆ బాధ భరించలేక గుండెపగిలేలాగ అరిచారు. మా నాన్న. ఆ అరుపుల్ని నాలుగు గోడలమధ్య సమాధి చెయ్యబడ్డాయి. దాహం దాహం అంటూ అలమటించి పోతూఉంటే భయం భయంగా నేను నాన్నను సమీపించి చివరిసారిగా నేను అందించిన మంచినీళ్ళు త్రాగి కన్నుమూశారు. అవేకాబోలు తులసినీళ్ళంటే. ఆ రోజునుంచి నాలో పగ ప్రతీకారం జ్వలిత జ్వాలలైనాయి. ఆ జ్వలితజ్వాలల్ని నాలోనే దాచుకుంటూ సమయంకోసం కాచుకొని ఉన్న కాలనాగుని నేను!

కిర ; మంచిగా బ్రతుకుతున్న మా నాన్నను బజారుపాలుచేసిన మిత్రద్రోహి ఆ రాజేంద్రభూపతి గూడెం ప్రజల పంటకుప్పల్ని తను తగులబెట్టి చక్కగా పక్కకు తప్పుకుని ఆ తప్పును మా నాన్నపై నెట్టిన ఆయన్ని చిత్రహింస చేయించాడు. నోటికొచ్చిన ధావ్యం మంటల్లో మసి అవుతూఉండగా న్యాయాన్యాయాలు తెలుసుకోలేని గూడెం ప్రజలు మా నాన్నను కొరడాలతో కొడుతూ లాక్కుపోతూ ఉంటే "బాబూ నాకేం తెలియదు" ఆ కుప్పల్ని నేను తగులబెట్టలేదంటూ, దణ్ణం పెడుతుంటే నాకు పతిభిక్ష పెట్టండి నా నుదుటి కుంకుమ నిలబెట్టండి బాబూ అంటూ మాఅమ్మ ఆ రైతుల్ని ప్రార్థిస్తూఉంటే దీన్నంతా తిరునాళ్ళగా రెండంతస్తుల మేడలోనుంచి చూస్తున్న ఆ

భూపతిని నా కనుపాపల్లోనే ఖైదీచేశాను. ఆ నాటినుంచీ—ఈ నాటి వరకూ పగపగ అంటూ పగ సాధింపుకు పంజా విప్పిన పెద్ద పులిని నేను.

ధర్మ : శహభాష్!

మద : పగ ప్రతీకారాలతో బుసలుకొడుతున్న ఈ కాలనాగును తన కాల కూట విషంతో ఆ భూపతి వంశాన్నే కాటువేస్తుంది. పరువు ప్రతి ష్ఠలతో పదిలంగా బ్రతికే ఆ నమ్మకద్రోహుల నిజ స్వరూపాలను బట్టబయలు చేస్తుందీ కాలనాగు.

కిర : ధన బలంచేత విర్రవీగే ఆ ధనాంధులకు తన పంజాదెబ్బ రుచి చూపు తుంది ఈ పులి. నమ్మిన మిత్రుడ్ని ద్రోహంచేసిన ఆ మిత్రద్రోహి గుండెల్ని చీల్చి తన రక్తదాహం తీర్చుకుంటుందీ పెద్దపులి.

మద : ఆ కామాంధుడ్ని కాటువెయ్యందే నిద్రపోదు ఈ కాలనాగు.

కిర : దెబ్బకు దెబ్బ తియ్యందే ఊరుకోదు ఈ పులి.

ధర్మ : యక్స్‌లెంటు! మీ పగ ప్రతీకారాలకి పరువంలో ఉన్న ఆ సరోజను సమిధగా చేయండి.

మద : సరోజను కాటు వేస్తాను.

కిర : ఆ సత్యానందును బలి తీసుకుంటాను.

ధర్మ: (ఫోన్ మ్రోగింది) హల్లో ఎవరూ? రాంసింగారా! ఆ అలాగే! (ఫోన్ పెట్టి) మదన్, కిరణ్ మీరిద్దరూ వెంటనే రాంసింగ్ దగ్గరకెళ్ళి రావాలి.

కిర : అలాగే బాస్!

ధర్మ: త్వరగా!

మద : OK బాస్! (బయటికి వెళ్ళారు)

ధర్మ: ఈ దెబ్బతో ఆ రాజేంద్రభూపతి వంశం బూడిదయి పోయింది. హ హ హ – హ హ హ!

ప్రతా : (ప్రతాప్ ప్రవేశం. చేతిలో సూట్ కేస్ ఉంది) ఏంటిబాస్ నవ్వు తున్నారు?

ధర్మ: ఈరోజు చెప్పలేనంత సంతోషంగా ఉంది.

ప్రతా : ఈరోజు నాకూ సంతోషంగాఉంది. ఎందుకోసమో తెలుసా? ఇప్పుడు ఒక అడపడుచు పెళ్ళి ఆగిపోయింది. ఆడపిల్ల తండ్రి ఇస్తానన్న కట్నం సమయానికి ఇవ్వలేకపోతే ఆ పెండ్లికొడుకు తాళికట్టలేదు. ఆ దారినే వస్తున్న నాకు ఆ సంఘటన చూచిన క్షణంలో కళ్ళవెంట నీళ్ళు తిరిగాయి. నా ఎదుటే ఒకఅమ్మాయి జీవితం చెరిగిపోతుంది. వెంటనే 1000 రూపాయలు ఇచ్చి పెళ్ళి చేయించి వస్తున్నా బాస్ !

ధర్మ: చాలా మంచిది ప్రతాప్ ! ఈ సమయంలో నీ చెల్లెలేఉంటే ఎంతో సంతోషపడేది.

ప్రతా : బాస్ ! (పెద్దగా)

ధర్మ: ఆ కిరాతకుడు పొట్టనబెట్టు.........

ప్రతా : బాస్ ! ఆ విషయం నాకు గుర్తుచేయకండి, నా చెల్లి విజయ విషాద గాధ నాకు వినిపించకండి.

ధర్మ: పిచ్చివాడా ! చెల్లికి అంత అపకారం తలపెట్టిన ఆ నీచుడ్ని.........

ప్రతా: కత్తికాక కండగా నరికేస్తాను. !

ధర్మ: బాగా గుర్తుతెచ్చుకో..............

ప్రతా : నా బంగారుచెల్లి చచ్చిపోయి, No No చంపబడి ఇప్పటికి 3 సం॥ నేను బ్రతికిందే నాతల్లికోసం ! తల్లీ, దండ్రీ నేనై పెంచాను. కోరిన కోరిక కాదనకుండా తీర్చాను. సకల సద్గుణ సంపన్నుడయిన రమేష్ని ప్రేమించి, ప్రేమించబడింది. రమేష్ నన్ను పిలవేసి అడిగాడు. "నేను మీ చెల్లెల్ని ప్రేమించానూ, పెండ్లి చేసుకుంటాను" అని. అవి మాటలుకావు. అమృతపు ఊటలు. నా హృదయంలో అమృతం వర్షించింది. నా ఇష్టంతోటే నా చెల్లిపెండ్లి జరిపించేను. కాని "మొదటిరాత్రి.... ప్రతి పరువాల బొమ్మా పసిడి కలలు కనే కమ్మనిరాత్రి, అదే మొదటిరాత్రి" కోరుకున్న వరునికి చేరువయ్యే రాత్రి, ప్రతి చెల్లి హృదయంలో పన్నీటి జల్లులు కురిసేరాత్రి ప్రతి స్త్రీ హృదయంలో చల్లని శతకోటి చంద్రికలు ఉదయించే రాత్రి, ప్రతి చెల్లినోటా వేయి కోయిలల మధురగానం వినిపించే

రాత్రి, ప్రతి ఆడపడుచు జీవితంలో సన్నాయి గీతాలు మారు మ్రోగే రాత్రి, అదే....అదే....అదే మొదటిరాత్రి. కా...కానీ....నా చెల్లి మధురమైన మొదటిరాత్రిలో అమావాస్య చీకటులు చిందులు వేశాయి. అదే కాళరాత్రి. నా చెల్లి హృదయంలో కురిసింది పన్నీటి జల్లులుకావు—నిప్పులవర్షం. నా చెల్లి హృదయంలో ఉదయించింది శతకోటి చంద్రికలుకావు. నల్లనిదట్టమైన రాక్షసమేఘాలు. నా చెల్లి నోట వినిపించింది మధుర గానం కాదు. గావు కేకలు. నా చెల్లెలి జీవితంలో మ్రోగింది సన్నాయి గీతాలుకాదు — స్మశానానికి పంపుతూ పాడే విషాదగీతికలు. హా హా హా ....

ధర్మ: ప్రతాప్!

ప్రతా: పచ్చని పెండ్లి తోరణాలు ఇంకా వాడనేలేదు. పసుపు పారాణి సరిగా ఆరనేలేదు. కళ్యాణ తిలకంతో చీరెసారెలతో అత్తగారింట అడుగు పెట్టాల్సిన నా చెల్లి స్మశాన వాటికలో చేరాల్సి వచ్చింది. అత్తవారింట పిల్లా పాపలతో హాయిగా కాపురం చేస్తున్న చెల్లిని చూచి సంతోషపడాల్సిన నేను కాటిలో భగ్గు భగ్గున మండే మంటల్లో కాలిపోతూ ఉన్న చెల్లినిచూచి గుండెపగిలేలా ఏడ్వాల్సి వచ్చింది. దీనంతటికీ కారణం వాడే వాడే, ఆ రాజేంద్ర భూపతీ, వాడి మనుషులు. వాళ్ళే రమేష్‌ని చంపి నా చెల్లిని చెరిపించి.

ధర్మ: ప్రతాప్, బాధపడకు.

ప్రతా: హుం! బాధ! ఏనాడైతే నా చెల్లి శీలం కోల్పోయి ఉరివేసుకొని మరణించిందో ఆ రోజే ఈ గుండె బండబారిపోయింది. ఈ గుండెకి బాధలూ, బంధుత్వాలూ లేవు. ఈ గుండెల్లో మండే అగ్ని పర్వతాలు ఉన్నాయి. అవి బ్రద్దలైనరోజు భూపతి బూడిదపాలై పోతాడు,

ధర్మ: నీ చెల్లి ఎలా నాశనమైపోయిందో అలాగే ఆ పరోజ జీవితాన్ని నాశనం చెయ్యి. అప్పుడే నీ చెల్లి ఆత్మకి శాంతి కలుగుతుంది.

ప్రతా : నా చెల్లి ఆత్మశాంతిస్తుందంటే దాన్ని ముక్కలు ముక్కలుగా నరికి నా చెల్లి సమాధిచుట్టూ చల్లుతాను. దాని రక్తంతో నా చెల్లి సమాధిని అభిషేకం చేస్తాను.

ధర్మ : చేతల్లో చూపించు నీ తడాకా !

ప్రతా : మీరే చూస్తారుగా బాస్ !

ధర్మ : సరే ! మన రెండో అంతస్తులో నల్లటేబుల్‌లో ఎర్రఫైలు ఉంది పట్టుకురా.

ప్రతా : అలాగే (వెళ్లాడు)

ధర్మ : ఈ ప్రతాప్ మాటంటే మాటే ! ఆ సరోజ శీలం చితికిపోతుంది. ఆ భూపతిపై మూడు కత్తులు ఒక్కసారిగా విరుచుకుపడతాయి. హ్హ హ్హ హ్హ

(బయటినుంచి కిరణ్ మదన్ ప్రవేశం)

ధర్మ : ఏమైంది కిరణ్ ?

కిర : ఈ ఫైలు ఇచ్చారు బాస్. (ఫైలు ధర్మరాజుకి ఇచ్చును)

మద : మిమ్మల్ని తర్వాత కల్సుకుంటామన్నారు.

ప్రతా : (ప్రవేశం) ఇదిగో బాస్ ఫైలు.

ధర్మ : సరే అన్నీ సవ్యంగానే జరిగాయి.

ప్రతా : మార్వాడి మల్లిక్‌గారు 20 వేలు ఇచ్చారు బాస్ !

ధర్మ : ఏవీ ఇలా ఇవ్వు.

ప్రతా : (జేబునుంచి తీసి ఇస్తూ) ఇదిగో బాస్ ఒక వెయ్యి తగ్గాయి.

ధర్మ : ఓ.కె. మన ప్లాన్ సక్సెస్ అయింది. మనం పట్టిందల్లా బంగారమే.

(పూజారి, శిష్యుడు ప్రవేశం)

పూజా: నమస్కారమండీ ధర్మరాజుగారు.

ధర్మ : దండాలు పంతులు - కూర్చోండి.

పూజా: మంచిది నాయనా !

శిష్య : ఈయన మీ నాయనా గులువుగారూ ?
పూజా: ఒరే శిష్యా ! అరవకుండా కూర్చో.
శిష్య : అలిస్తే కొంతాలా ?
పూజా: నోర్మయ్ !
శిష్య : (నోరుమూసుకొంటాను)
పూజా: ఏమిటీ ధర్మరాజుగారు. ఇందాక శరభయ్యగారితో నన్ను రమ్మని కబురు పెట్టారు.
ధర్మ : నీకీ విషయం తెలిసిందా ?
మద : ఈ రోజునుంచి ధర్మరాజుగారు రామాలయమునకు ట్రస్టీబోర్డు ప్రసిడెంటు.
కిర : మేము ఐదుగురం మెంబర్లం.
పూజా: ఆ !
ప్రతా : ఏంటి నోరు తెరిచారు ?
పూజా: అహ ! ఏమీలేదు.
ధర్మ : పూజారిగారు మీరేమీ భయపడకండి. మీరు మాతో ఎంతబాగుంటే మీ జీవితం అంత బాగుంటుంది.
పూజా: అంటే ?
ప్రతా : మేము చెప్పినపని చెయ్యాలి.
మద : మేము పాడినపాట పాడాలి.
కిర : మేము ఆడిన ఆట ఆడాలి.
శిష్య : ఆటలంటే చికుచికు పుల్ల, గిల్లీకర్ర. బలిగుడ్డూ ఆడతారా !
కిర : రేయ్ ! నోర్మయ్ !
పూజా: ధర్మరాజుగారు మీరు ఇలా బలవంతంచేస్తే ఎలాగండీ.
ధర్మ : ఛ ఛ ! బలవంతం ఏమీలేదు.
ప్రతా : మా మాట వినకపోతే నిన్ను పూజారి పదవినుంచి తొలగిస్తాం.
మద : నిన్ను ఈ లోకంనుంచి పై లోకానికి పంపాల్సి వస్తుంది.

కిర : నీ బ్రతుకు దీపావళిలా దేదీప్యమానంగా ఉండాలంటే నువ్వు మాతో సహకరించాలి. లేదా చీకటి బ్రతుకు బ్రతకాల్సి వస్తుంది.

ధర్మ : మా మాట వినటమంటే! నువ్వేం దొంగతనం చెయ్యాల్సిన పని లేదు.

ప్రతా : ప్రతిరోజూ నువ్వు గుడిలో పూజలు చెయ్యాల్సిన పనిలేదు.

మద : నైవేద్యం పెట్టేపని అసలేలేదు.

కిర : అగండలం వెలిగించే ప్రసక్తిలేదు.

పూజా: అపచారం! అపచారం! గుడిలోని దేవుడికి ప్రతిరోజూ నైవేద్యం పెట్టకపోతే మహాపాపం! ఆ దేవుడ్ని పస్తులు ఉంచకూడదు. అది వినాశనానికి నాంది. గుడిలో ప్రతినిత్యం అగండలం వెలగాలి. లేకుంటే మన గ్రామానికే గ్రహణం పడుతుంది. కీడు వాటిల్లుతుంది.

ధర్మ : పాపం! పుణ్యం అనే పదాలు మా నలుగురి డైరీల్లోనేలేవు. వాటికి మేం చాలా దూరం.

ప్రతా : మా మాట ఇంతే – ఇదిగో డబ్బు. ఇంత డబ్బు నీ జీవితంలో సంపాదించలేవు. ఆలోచించుకో!

మద : డబ్బుకు లోకం దాసోహం! డబ్బున్నవాడే ఈ రోజు మనిషి. మనిషి–మనిషిగా బ్రతకాలంటే డబ్బు కావాలి. మా మాట విని ఈ డబ్బుతో నీ బ్రతుకు బంగారుమయం చేసుకో. లేదా నిజాయితీతో నిలబడితే నీ బ్రతుకు నికృష్టం అవుతుంది. ఆలోచించుకో!

కిర : పూజారీ! మీ ఇంట్లో పెండ్లికి రెడీగా ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. డబ్బులేక వారికి పెండ్లి చెయ్యలేకపోయావు. ఈ డబ్బు నీ దగ్గర ఉంటే నీ కుమార్తెల వివాహం రంగరంగ వైభవంగా జరిపించవచ్చు. వారికి పెండ్లిచేసి అత్తవారింటికి పంపవలసిన నీవు వారిని అత్తగారింటికే పంపుతావో లేక కాటికే పంపుతావో ఆలోచించుకో. ఇదిగో డబ్బు.

ప్రతా : ఇదిగో డబ్బు! ఇదిగో డబ్బు!
మద : ఇదిగో డబ్బు! ఇదిగో డబ్బు!

ముగ్గురూ ; ఇదిగో డబ్బు! ఇదిగో డబ్బు!

(పూజారికి తల తిరిగినంత పని అయింది. ఒక్కసారిగా మూడు కట్టల డబ్బుని లాక్కుంటాడు. పిచ్చిగా నవ్వాడు. హాయిగా నవ్వాడు)

ధర్మ : బ్రతక నేర్చిన బ్రాహ్మణుడవయ్యా!

ప్రతా : ఇక నీ జీవితంలో చల్లని వెన్నెల కురుస్తుంది.

మద : మీ కుమార్తెల వివాహం వైభవంగా జరుగుతాయి.

కిర : ఈ నీ జీవితంలో శతకోటి వసంతాలు తొంగిచూస్తాయి.

ధర్మ ; ఇప్పుడు నీవు దరిద్రదేవతకు దూరమయ్యావు.

పూజా: ధనలక్ష్మి వచ్చి నా యింటి తలుపు తడుతుంటే తలుపు బిడాయించి కూర్చునే అవివేకినా ధర్మరాజుగారు. దేవుణ్ని నమ్ముకుని నీతి నిజాయితీగా బ్రతికిన రోజుల్లో నాకు తింటానికి రెండు మెతుకులు దొరకలేదు. కలిసి వచ్చిన అదృష్టాన్ని కాలదన్నుకుంటానా?

ధర్మ : హ హ హ! పూజారి! నీవయ్యా మనిషివంటే. ఏ గాలికి ఆ గొడుగు పట్టాలంటే అది కేవలం నీవల్లే అవుతుంది. మన ఈ కలయిక కలకాలం మూడుపువ్వులూ ఆరుకాయల్లా దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటూ ఈ శుభసమయంలో ఒకచిన్న మందుపార్టీ.

ప్రతా : ఇదిగో చుక్క. (బాటిల్ చూపి)

పూజా: ఎంతైనా పత్ బ్రాహ్మణ వంశస్తుణ్ని గదటండీ!

కిర ; ఇంకా కులాలెక్కడ పూజారి!

మద ; మీ అమ్మాయిని ఇవ్వండి నేను పవిత్రంగా పెండ్లి చేసుకుంటాను.

ధర్మ : హ హ హ! భలే భలే!

శిష్య : వరమడవే....

ప్రతా : పుచ్చుకోండి చుక్క.

పూజా: మరీ....పల్లిగ్గానా ? అయినా—

మద ; ఇంకా మడి కట్టుక కూర్చుంటే ఎలాగండీ. ఇది ఈనాటిది కాదు. కావ్యాలకాలం నాటినుండీ వస్తుందే. ఆనాడు కాళిదాసు తాగితాగి కథలెన్నో కమ్మగా వ్రాశాడంట.

పూజా; అని ఎవరన్నారు ?

శిష్య ; మా నాయనమ్మ అంది.

పూజా; ఏడ్వావ్ నోర్ముయ్ !

శిష్య ; నేను ఏడవనేదు. నోర్ముయ్యలేదు.

కిర : దేవతలు దీని మహిమవల్లె సుఖసౌఖ్యాలు పొందారు. అమరులయ్యారు. పుచ్చుకో ఒక చుక్క.

పూజా; ఆఁ ! మరీ....మరీ... ఇలాఇవ్వు. (సీసా లాక్కొని కండువా చాటున తాగుతూ) కొట్టో కొట్టు.

శిష్య ; గుర్రూ గుర్రు కొట్టేదేంటి గుర్రూ ?

పూజా; మధ్యలో మాట్లాడించకు. పట్టు దొరకదు.

శిష్య ; పట్టంటే ?

పూజా; (ఖాళీసీసా ఇస్తూ) ఇదిగో !

శిష్య ; ఇదేంటి గుర్రూ పిల్లకాయల పాలసీసా లాగుంది. హి హి హి
(అందరూ నవ్వుతారు. కామినీ వచ్చింది-డాన్స్ చేస్తుంది)

Song No. 3

— తెర —

నాల్గవ రంగం

[భూపతిగారి భవనం. మూడు వాకిళ్ళు ఉన్నాయి. మధ్యవాకిలి లోనికి, ఎడమవాకిలి బయటికిదార్లు. మధ్యవాకిలి పైభాగమున శ్రీ వెంకటేశ్వర స్వామివారి పటము. రెండు కుర్చీలు; ఒక ప్రక్క Table ఉన్నాయి.

-: తెర లేచింది :-

సరోజ దిగులుగా కుర్చీలో కూర్చొని ఉంది. సరోజ వేదనతో కూడిన భావమ వ్యక్తపరుస్తూ దేవునిపై ఒక పాట పాడుతుంది. పాట అయిన తర్వాత విశ్వం ప్రవేశం]

విశ్వ : సరోజా !

సరో : విశ్వం !

విశ్వ : సరోజా కష్టాలు మానవునికికాక మానుకు వస్తాయా. కష్టాలు వచ్చాయని కన్నీరు కారుస్తూ దిగాలుపడి కూర్చుంటే ఎలా ?

సరో : అంతకంటే చేయగలిగిందేమిటి విశ్వం ? చెయ్యని నేరానికి నాన్నగారు జైలులో మ్రగ్గుతున్నారు. ఆయనను విడిపించే శక్తి నాకు లేకపోయింది. అన్నయ్యకు తెలియజేస్తే ఇంతవరకూ రాలేదు.

విశ్వ : నువ్విలా అధైర్య పడకు సరోజ, మీనాన్నగారు ఎలాంటి అవినీతి పనులూ చెయ్యలేదు. దొంగతనం చెయ్యాల్సిన అవసరం ఆయనకి లేదు. రాదు. కాకపోతే కొందరు దుర్మార్గులు నగలు దొంగిలించి ఆ నేరం మీ నాన్నమీద మోపారు. ఈనాడు కాకపోయినా ఏనాడైనా బయట పడుతుంది.

సరో : ముందు మా నాన్న జైలునుంచి విడుదల కావాలి. అందుకు ఏం చెయ్యాలో ఆలోచించు విశ్వం !

విశ్వ : ఏం చేస్తావ్ నువ్వు ?

సరో : మా నాన్నగారికోసం ఏమైనా చేస్తాను, ప్రాణాన్నైనా పణంగా పెడతాను.

విశ్వ : ఫర్వాలేదు. భూపతిగారి బిడ్డవనిపించావు. సరే....నేను నీకో శుభ వార్త చెప్తాను. నాకేమిస్తావ్ ?

సరో : నువ్వు ఏం కోరుకుంటే అది ఇస్తాను.

విశ్వ : మాట తప్పవుగా ?

సరో : నేను ఇవ్వగలిగినది అయితేనే !

విశ్వ : నువ్వు ఇవ్వగలిగినదే ఇవ్వు. తర్వాత ఇవ్వనని మారాంచేస్తే బలవంతానైనా తీసుకుంటాను.

సరో : సరే చెప్పు !

విశ్వ : మీ నాన్నగారు !

సరో : ఆఁ ! మా నాన్నగారు ?

విశ్వ : మీ నాన్నగారు !

సరో : అబ్బా ! చెప్పూ !

విశ్వ : మీ నాన్నగారు ఈ రోజే విడుదలయ్యారు.

సరో : ఆఁ ! (ఆశ్చర్యంతో మిశ్రమైన సంతోషం)

విశ్వ : నిజం. మీ నాన్నగారు విడుదలయ్యారు.

సరో : నిజంగానా ? ప్రామిస్ !

విశ్వ : ప్రామిస్ !

సరో : నేను నమ్మలేక పోతున్నాను విశ్వం ! సరే నాన్నగార్ని మీరెలా విడుదల చేశారు ?

విశ్వ : నేనే బెయిల్ ఇచ్చాను.

సరో : విశ్వం ! నీవు మనుషుల్లో దేవుడివి !

విశ్వ : (చిరునవ్వుతో) అదిగో అప్పుడే నన్ను పొగిడేస్తున్నావు. పొగడ్తలు మనిషిని గర్విష్టిగా మారుస్తాయి సుమా !

సరో : ఇవి పొగడ్తలు కాదు విశ్వం !

విశ్వ : పొగ త్త అక్షవో కాదో తెలియమనాని నువ్వు విచారంగా ఉంటే నా నవ్వుటలో ఏదో కలతగా ఉంది సరోజా ! ఏదీ ఒక్కసారి నవ్వు.

సరో : అబ్బ ! పో ! విశ్వం !

విశ్వ : నవ్వాలి. ఆ నవ్వులో జరిగిపోయిన విషాదాన్ని విస్మరించి, సంతోషానికి స్వాగతం పలుక్కుదాం.

సరో : మాలిం పుట్టి. (నవ్వింది. గంగలా నవ్వింది)

విశ్వ : నవ్వు....నవ్వు.... నవ్వవే నా చెలి !

(ప్రేమ గీతిక)

Song No. 3

సరో : విశ్వం ! జీవితమంటే ఇదే కాబోలు. క్షణంసుఖం, క్షణందుఃఖం, ప్రతిజీవి ఈ రెంటినీ అనుభవించాలి కాబోలు.

విశ్వ : చీకటి వెలుగుల్లా, సుఖదుఃఖాల మేలు కలయికే జీవితం సరోజా.

సరో : నాన్నగారేరి విశ్వం ! ఎక్కడున్నారు ?

విశ్వ : మీ నాన్నగారు లాయర్ విశ్వనాథ్‌గారితో మాట్లాడి వస్తానన్నారు. మరి నా ప్రజంటేషనేంటి ?

సరో : ప్రజంటేషనేంటి ?

విశ్వ : అందాల బొమ్మకి ఆదమరుపు అపాయం !

సరో : మీకు ప్రజంటేషన్ ఏమిటబ్బా (ఆలోచన)

విశ్వ : ఏరు దాటింతర్వాత తెప్ప తగలెయ్యకు.

సరో : ఓ....ఆ ప్రజంటేషనా !

విశ్వ : అబ్బ ! ఇప్పుడు గుర్తుకొచ్చిందన్న మాట.

సరో : ఈ బీదరాలి దగ్గర ఏముంది మహాప్రభో తమరి కివ్వటానికి ?

విశ్వ : పిదపలుకు లేలవే బాల ! మధురమైన నీ అధరామృతాన్ని అందించవే అమ్మాలమిన్న.

సరో : కవిరామృతాన్ని కురిపిస్తున్నారుగా.

విశ్వ : సరోజా ! రంభా ఊర్వశుల అందచందాలను అతి మృదుమధురంగా వర్ణించ లేకపోవచ్చు. చార్మినార్ నిర్మాణ చాకచక్యాన్ని గూర్చి

కవితల్లిలేక పోవచ్చు. మయూరి నాట్యాల్ని, రాజహంస నడకల్ని కోకిల గానాన్ని గురించి పండిత పామర రంజితంగా గీతికలు గియ్యలేను. ఉదయిస్తున్న బాలభానుని ఉషఃకిరణాలను, ఉదయ రాగాన్నిగూర్చి, అస్తమిస్తున్న అరుణుని అరుణారుణ కిరణాలను, అరుణరాగాన్నిగూర్చి కావ్యాలను కల్పించలేను. కానీ– నా హృదయ మందిర సుందరి అరుణ అధరాల అమృతసోనల్ని గురించి అనర్గళంగా ఆశు కవిత్వం చెప్పగలను.

సరో : అంటే తమరు ఆడవారి అందచందాలను వర్ణించే శృంగార కవులన్న మాట.

విశ్వ : అన్నమాటొ, ఉన్నమాటోగాని–నీ విచ్చేసిన మాటని దాటేస్తున్నావు.

సరో : ఏదోపాపం అత్తకొడుకని అడిగిందిస్తానంటే అంత తొందరా!

విశ్వ : పసంతైన పదహారేళ్ళ పడుచుపిల్ల అందులో మామకూతురు ప్రక్క నుంటే ఈ పిల్లగాడికి ఈ పిల్లగాలితప్ప మరేగాలి తగుల్తుంది?

సరో : ఛీ....పో! (సిగ్గు మొగ్గలు వేసింది)

విశ్వ : సరోజా! నీ మన్నవి నీ బుగ్గలు సిగ్గులతో మొగ్గలు వేస్తుంటే - నీ సిగలోని సిరిమల్లె మొగ్గ చిన్నబోయింది

సరో : అయ్యా! శృంగార కవిగారూ మీ పట్టణ ప్రయాణమెప్పుడో?

విశ్వ : ఆ సంగతి మీ కెందుకో?

సరో : (ప్రేమతో) ఇక్కడఉంటే ఈ పిల్లగాడు మరీ చెడిపోతున్నాడు.

విశ్వ : అందుకు ఈ కలువ కన్నుల కన్నెపిల్లే కారణమనుకుంటాను.

సరో : నేనేంకాదు.

విశ్వ : మరి?

సరో : ఈ అల్లరి బుల్లోడే! (దూరంగా పోయింది)

విశ్వ : (సరోజని పట్టుకొని ముద్దాడబోయాడు) ఈ ముద్దుల గుమ్మకాదా!

సరో : ఛీ : పో!! (సిగ్గు)

విశ్వ : సరోజా! నన్ను చూస్తే నీకెందుకంత సిగ్గు. (ఇద్దరూ ప్రేమతో కౌగలించుకున్నారు విడిపోయారు)

సరో : విశ్వం ! ఈ దొంగతనం మా నాన్నగారిపై మోపకుంటే ఈపాటికి మన పెండ్లి జరిగివుండేది.

విశ్వ : భవిష్యత్తునుగూర్చి ఎవరూ చెప్పలేరు సరోజా !

సరో : తానొకటి తలిస్తే దైవమొకటి తలచినట్లుగావుంది మన విషయం.

విశ్వ : ఇంకెక్కడి దేవుడు సరోజా ! అన్యాయాన్ని ఆపలేక, అక్రమాన్ని చూడలేక రాయిలా హాయిగా నిద్రిస్తున్నాడు ఆ దేవుడు. అధర్మం అధికారం చెలాయిస్తూవున్న ఈ సమాజంలో ధర్మానికి దారిచూపలేక దేవుడు మూగబోయాడు.

సరో : విశ్వం ! ఆ మాట మాత్రం అనకు. నా దేవుడు మూగబోలేదు.

విశ్వ : మూగబోకపోతే ఏం చేస్తున్నాడు ? ఆ దేవుణ్ని మీరు ఇలవేల్పుగా భావించి తరతరాలుగా ఆరాధిస్తూ, మీ ఆస్తినంతా ధారపోశారు. దేవుని నగలు మీ నాన్నగారు దొంగిలించారని జైలుకి పంపారు. మీ దేవుడే మహిమ గలవాడైతే ఆ దొంగలెవరో తెల్పగూడదా ? వారిని శిక్షించగూడదా ? సతీ సాంగత్యంలో మీలాంటి భక్తులగోడు ఆలకించకున్నాడా ? ఏం చేస్తున్నాడు ?

సరో : విశ్వం ! దైవమెప్పుడూ న్యాయంవైపే ఉంటాడు. అందుకే మా నాన్నగారు వెంటనే విడుదలైనారు. ఇదంతా ఆ దేవుని లీల మాత్రమే విశ్వం.

విశ్వ : మంచిని మానవత్వాన్ని గేలి చేయడమేనా మీ దేవునిలీల. మీ నాన్నను విడిపించింది ఆ దేవుడు కాదు. మానవుడు. మంచిని పెంచేమనిషి. అన్యాయాలకు అక్రమాలకూ అడ్డులేని ఈ రోజుల్లో మీ దేవుడువాటిని అడ్డగించి మంచికిమార్గంచూపి, ధర్మాన్ని నాలుగు పాదాల నడిపించకూడదా ?

సరో : తాత్కాలికంగా అన్యాయాలకు, అక్రమాలకు అడ్డులేకపోయినా, అవి శాశ్వతంకావు. న్యాయానికి, ధర్మానికి చివరి విజయం. దేవుడు దయామయుడు విశ్వం. న్యాయానికి ధర్మానికి ఆయన అండగా ఉంటాడు.

విశ్వ : వరే మనిద్దరికీ వాదనెందుకు. మీ అన్నయ్యకూడా ఈ రోజే రావచ్చు.

సరో : వస్తే మరీ మంచిది. ఈలోగా నేను రామాలయానికి వెళ్ళి నాన్న గారిపేర పూజ చేయించి వస్తాను. నీవుకూడా రా విశ్వం

విశ్వ : ఆ దేవునికి నమస్కరించని నేను దేనికిలే, నీవు వెళ్ళిరా.

సరో : మన జీవితాలు రెండూ ఒకటే అయినా, మన నమ్మకాలు వేరువేరు. ఎలా సాగుతుందో మన జీవితనౌక.

విశ్వ : ఈ సుందరి పొందులో మన జీవితనౌక ఎంతో మధురంగా సాగి పోతుంది.

సరో : ఆఁ! అలాగా!

విశ్వ : ఈ సౌందర్యరాశి నా ప్రక్కనుంటే నాకు ఈ లోకంలో కొదు వేముంది.

(టైంచూసి) అప్పుడే చాలా టైమయింది. బజారుకెళ్ళి రావాలి.

సరో : త్వరగా వస్తావా!

విశ్వ : వేరే చెప్పాలా? సంధ్య దొరికితే సంధ్యవేళ పావురంలా పరుగెత్తి నీ గూట్లో వాలకుంటానా!

సరో : ఛీ! పో! చిలిపి!

విశ్వ : అలాగే పోతాను దేవీ!

(విశ్వం బయటికి, సరోజలోనికి వెళ్ళింది. బయటినుంచి ప్రతాప్ ప్రవేశించాడు సిగరెట్ వెలిగించాడు)

ప్రతా : సరోజా! సరోజా!

సరో : (వచ్చి) ప్రతాప్‌గారా! ఏంటి ఇలా దయచేశారు.

ప్రతా : తమ దర్శనం కోసం.

సరో : (కూర్చొండి) నేనెందుకు గుర్తుకొచ్చి ఉంటానో.

ప్రతా : ఎన్ని పనులు నాకు ఉన్నా స్నేహితురాల్ని మరిచేటంత మతి మరుపు వాడ్నికాను సరోజా! ఇంతకీ మీ నాన్నగారేరి?

సరో : పట్టణమెళ్ళారు.

ప్రతా : ఎందుకు ?

సరో : మీకు నిజంగా తెలియదా ?

ప్రతా : నాకు తెలియదు.

సరో : ఊరంతా కోడై కూస్తుంటే మీకు తెలియకపోవట మేమిటండీ ?

ప్రతా : అసలేం జరిగింది సరోజా ?

సరో : రామాలయం నగలు మా నాన్నగారు దొంగిలించారని జైలుకు తీసుకెళ్ళారు.

ప్రతా : ఆ ! ఎంత ఘోరం, ఎంత ఘోరం. చీమకైనా రవ్వంత కీడు తల పెట్టని మీ నాన్నగారిపై అంతటి అభాండము వేసిన ఆ పాపాత్ము లెవరై ఉంటారు.

సరో : ఎవరో జోషఫ్ చేసినపని. దమ్ములేని దద్దమ్మలు చేసిన పని.

ప్రతా : (నిట్టూర్చి) సరేగానీ ఇంతకీ నాన్నగారు జైల్లో ఉన్నారన్న మాట, అయ్యో నేను మాట్లాడదామనుకున్న శుభకార్యానికి అంత రాయం కలిగిందే.

సరో : ఏమిటా శుభకార్యం ?

ప్రతా : ఇంకేముంది. మన పెండ్లి గురించే.

సరో : ఏంటీ ? మనకి పెళ్ళా. (నవ్వింది)

ప్రతా : ఏమిటా నవ్వులు ?

సరో : మరేంటి ప్రతాప్! నింగీ నేల ఏకమౌతాయా ? పులీ మేకలకీ పొత్తు కుదురుతుందా ?

ప్రతా : నేను తలుచుకుంటే నింగీనేలేకాదు ఈ సృష్టినే ఏకం చేస్తాను. పులీ మేకకీ స్నేహం కలిపిస్తాను. ఇదంతా ఎందుకోసమో తెలుసా ? నీ పొందును అందుకొనుటకు.

సరో : తూర్పున ఉదయించే సూర్యుడు పడమట ఉదయించవచ్చునేమో గాని నీవు మాత్రం నన్ను పొందలేవు. నన్ను పొందాలనే ప్రయత్నం మరొకసారిచేస్తే నీకు ఈమాత్రం విలువకూడా పోతుంది జాగ్రత్త.

ప్రతా : నిన్నే పెండ్లాడి తీరుతాను. పదిమందిలో నీ మెళ్ళో మంగళసూత్రాన్ని కడతాను.

సరో ; నాకు కాదు ! నా శవానికి.

ప్రతా ; సరోజా !

సరో ; ప్రతాప్ ! మనసున్న మనిషిగా భావించి ప్రార్థిస్తున్నాను. మన స్నేహబంధాన్ని అలాగే ఉండనీయి, అంతేగాని స్నేహబంధాన్ని వివాహ బంధంతో బలితియ్యకు.

ప్రతా ; అంటే ?

సరో ; మన మిద్దరం స్నేహితులుగానే ఉందాం.

ప్రతా : అంటే నేను అప్పు డప్పుడూ నీ ఇంటికి రావచ్చు. చాటు మాటు సరసాలు సాగించవచ్చు. నీ ముద్దూ ముచ్చట్లు తీర్చుకోవచ్చు.

సరో ; ప్రతాప్ !

ప్రతా : హ హ హ కరెక్ట్ ! చాలా బాగా చెప్పావు. అంటే నేను నీకు కిరాయి మొగుణ్ని హ హ హ !

సరో ; ప్రతాప్ ! నా మాటను అపార్థం చేసుకొని పిచ్చిపిచ్చి ఊహల్లో ఊగిపోకు. ఆ ఊహల ఊయలతెగి ఊబిలోకి కూరుకుపోతావ్ జాగ్రత్త.

ప్రతా : హ హ హ ! సరోజా ! ఊబిలో కూరుకుపోయింది మీ కుటుంబం. మీ నాన్న జైలులో ఖైదీ, నీవు నా కౌగిలిలో ఖైదీ హ హ హ.... (పట్టుకోబోయాడు. దూరంగా పోయింది)

సరోజా ! ఈ రోజు ! ఇక్కడ ! ఈ గదిలో నిన్ను తనివితీరా అనుభవించి మరీ వెళతాను. ఎవరడ్డు వస్తారో నేనూ చూస్తా. హ హ హ___

(బయటనుంచి బూట్ల చప్పుడు)

సరో ; అడుగో మా అన్నయ్య వస్తున్నాడు. మర్యాదగా వెళ్ళు. లేకుంటే మా అన్నయ్య నీ ప్రాణాలు తీస్తాడు.

ప్రతా ; హః! బతికి పోయ్యావ్ ఈ రోజుకి. ఏదో ఒక రోజున నీ అందాలను ఆరగించకపోతే నా పేరు ప్రతాప్ కాదు వస్తా....

(Speed గా వెళ్ళాడు. సరోజ అక్కడే ఉన్నది సత్యానంద్ ప్రవేశం Bagతో)

సరో : అన్నయ్యా !

ఆన : చెల్లీ !

సరో ; అన్నయ్యా !

ఆన ; ఏంటి చెల్లీ ? ఏం జరిగింది ? ?

సరో ; (ఏడ్పు)

ఆన : అర్జంటుగా రమ్మని టెలిగ్రాం ఇచ్చావ్ !

సరో ; అందుకా ఇంత ఆలస్యంగా వచ్చావు.

ఆన : రావటానికి వీలు కాలేదమ్మ. నేను టూర్‌లో ఉన్నాను. అందువల్ల టెలిగ్రాం లేటుగా అందింది, నాన్నగారేరి ?

సరో ; నాన్నగార్ని జైల్లో పెట్టారు !

ఆన ; ఎవరూ ? ఎందుకు ?

సరో ; రామాలయంలోని నగల్ని మన నాన్న దొంగిలించారని పోలీసులు నాన్నను జైల్లో పెట్టారు.

ఆన ; ఆఁ! నాన్న దొంగా! No...No — మన నాన్న దొంగకాదు.... కాకూడదు.

భూవ : (ప్రవేశించి) మీ నాన్న దొంగరా బాబు !

సరో :
ఆన ; నాన్నా! (దగ్గరగా వెళ్ళారు)

భూప : ఔనమ్మా! మీ నాన్న దొంగ. తింటానికి తిరా జాలేక దేవునినగల్ని దొంగిలించే దౌర్భాగ్యుడమ్మా మీ నాన్న. ఒకనాడు కోటికి పడగెత్తిన ఈ కోటీశ్వరుడు రాజేంద్ర భూపతి దొంగరా!

ఆన : ఎవరన్నారు నాన్నా?

భూప : చట్టం. కళ్ళులేని ఈ గుడ్డి చట్టం. నిజాన్ని నిజంగా చూడలేని ఈ అవిటి చట్టం.

ఆన : అసలేం జరిగింది నాన్నా!

భూప : దీపావళిరోజు రాత్రి 10 గంటలకి పూజారి గుడి తాళాలు నా చేతికిచ్చాడు. ఆ రాత్రే గుడిలో దొంగతనం జరిగి దేవుని నగలు కాజేశారు. కాని తాళంకప్ప ఎప్పటిలాగే ఉంది. అందువల్ల ఆ నేరం నాపై పడింది. ఒక్కగానొక్క సాక్ష్యం ఉన్న ఆ గుడ్డిదేవుణ్ని హాస్పటల్‌లో ఎవరో కత్తితో పొడిచి చంపారు. వాడన్నా బ్రతికి ఉంటే నా నిర్దోషిత్వాన్ని రుజువు చేసేవాణ్ని. అందుకు ఆ నగల విలువ మనం కట్టాల్సివచ్చింది. మన ఎస్టేట్ అమ్మితే ఆ బాకీకి సరిపోయింది.

ఆన : నాన్నా!

భూప : ఆస్తి పోయిందని బాధ పడుతున్నావా బాబూ!

ఆన : ఎంతమాట అన్నారు నాన్నగారు. ఆస్తి పోయినందుకు కాదు నా బాధ. ఈ అపవాదు మనపై పడినందుకు.

భూప : శ్రీరామచంద్రునిపైనే అపవాదుపడితే మనమెంత బాబూ?

సరో : మీరు ఇక జైలుకి, కోర్టుకి వెళ్లాల్సిన పని లేదుగా నాన్నగారు?

భూప : లేదమ్మా – విశ్వం ఎక్కడికెళ్ళాడమ్మా?

సరో : ఏదో పని ఉందని బజారుకెళ్లాడు నాన్నా!

భూప : విశ్వం ఒక్కడేనమ్మా మన కుటుంబానికి అసలైన మిత్రుడు. ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు. నాకు జామీన్ ఇచ్చి విడుదల చేసి, ఈ కేసును గంటలో పరిష్కరించాడు.

ఆన : ఎస్టేట్ అమ్మేటప్పుడుకూడా విశ్వం ఉన్నాడా ?

భూప : ఉన్నాడు - ఈ విషయంలో ఎంతో చురుకుగా పనిచేశాడు.

సరో : మీరు విడుదల అయినట్లు చెప్పారుగాని, ఈ విషయం చెప్పలేదే నాకు.

భూప : మీరు బంగారుపతకాలని చెప్పలేదు కాబోలు.

సరో : నాన్న ఈ రోజు 15వ తేదీ అంటే మీ పుట్టినరోజు.

ఆన : ఈ ఆనందసమయంలో నాన్నగారి పుట్టినరోజు ఘనంగా జరపాలి సరోజా. నేను బజారుకెళ్ళి అన్నీ పట్టుకొస్తాను.

సరో : నాన్నా మీరు స్నానానికి లేవండి.
ఆన : వెళ్తొస్తా నాన్నా. (వెళ్ళాడు)
భూప : ఎందుకమ్మా ఈ ముసలివాడికి పుట్టినరోజు పండుగలు.
సరో : ఇది మా సంతోషం నాన్నగారు.
భూప : ఓ నిముషాల్లో మళ్ళీ వస్తానమ్మా !
సరో : ఎక్కడికెళుతున్నారు ?
భూప : నా మిత్రుడు బంగారయ్యగారింటికి.
సరో : త్వరగా రండి !
భూప : అలాగే (బయటికి వెళ్ళాడు)

(ఆనంద్ ప్రవేశం) - నాన్నగారెక్కడి కెళ్ళారు ?

సరో : బంగారయ్యగారింటికి.
భూప : (వస్తూనే) వెధవన్నర వెధవ !
ఆన : ఏమిటి నాన్నా ?
భూప : ఆఘోరించాడు బడుద్దాయ్ !

ఆన : ఎవరు నాన్నా ?

భూప ; వాడే ఆ బంగారుగాడు !

సరో ; బంగారు మామయ్య ఏమన్నాడు ?

భూప ; ఉంటేగా అంటానికి.

ఆన ; ఎక్కడికి కెళ్ళాడు ?

భూప : నేనింకా జైల్లోనే ఉన్నానని పట్నం వెళ్లాడంట ఏడుస్తూ !

ఆన : మీరు వచ్చినట్లు మామయ్యకి తెలియచకాబోలు.

భూప ; సరే! విశ్వ మొచ్చాడా ఇంటికి ?

ఆన : రాలేదు నాన్నా !

భూప : ఎక్కడికి కెళ్ళాడు ?

ఆన ; బజారు కెళ్ళాడంట. బజారులో ఎక్కడా కనిపించలేదు.

(సరోజ ఆనంద్ తెచ్చిన సామానుతో లోనికి పోవును)

ఆన ; నాన్నా స్నానం చేద్దురు పదండి !

భూప ; (లోనికి పోతూ) ఆ శ్రీనివాసుని పటం కాస్త తుడవరా ఆనంద్.

ఆన : అలాగే! మీరు వెళ్ళండి.

(భూపతి లోనికి, ఆనంద్ పటం టవల్‌తో తుడుస్తూ ఉంటాడు - లోనికి పోవును)

—: మ్యూజిక్ :—

(భూపతి వచ్చి కుర్చీలో కూర్చుంటాడు. లోపలినుంచి సరోజ స్వీట్సుతో, ఆనంద్ కోటు, కర్రతో ప్రవేశం)

సరో : కేక్ కట్ చేయండి నాన్నగారు.

భూప : (కేక్ కట్ చేయును, చప్పట్లు - ఒక ముక్క సరోజకి, ఆనంద్‌కి పెట్టును. వీరిరువురూ భూపతికి పెట్టెదరు స్వీట్సు)

సరో : ఇలాంటి పవిత్రమైన పుట్టినరోజు పండుగలు, ముందు ముందు మరెన్నో జరుపుకొని మాకు సంతోషాన్ని పంచాలి నాన్నగారు.

ఆన : Many Many Happy returns to you My dear father.

భూప : ఈ రోజు నా సుదినం బాబూ. శతకోటి దీపాల వెలుగు మీ ముఖాల్లో దోబూచులాడుతున్నాయి.

ఇద్దరూ: (తండ్రి పాదాలకు నమస్కరించారు)

భూప : (లేపుతూ) సుఖశాంతుల మేలుకలయికతో సకల సంపద కలిగి చిరంజీవులై వర్ధిల్లండి.

Song No. 5

ఓ నాన్నా! నీ మనసే వెన్న!.... (ధర్మదాత)

(పాట అయిపోయింది. బయటనుంచి విశ్వం ప్రవేశం)

ఆన : హల్లో విశ్వం!

విశ్వ : ఆనంద్! ఎప్పుడొచ్చావ్!

ఆన : గంట క్రితం!

విశ్వ : మీరెప్పుడొచ్చారు మామయ్యా?

భూప : నేను రావటం, పుట్టినరోజు పండుగ జరుపుకోవడం, అన్నీ జరిగి పోయాయి. నీవు మాత్రం రాలేదు. ఇదిగో స్వీట్.

విశ్వ : ఇలాగే మీరు నాకు ఎన్నోసార్లు స్వీట్సు పంచిపెట్టాలి మామయ్యా.

సరో : చిన్ని పిల్లాడు పాపం!

విశ్వ : నీవు మరీ బుల్లి బుజ్జాయివి.

ఆన : ఇద్దరూ ఇద్దరే మాటకార్లు.

భూప : కాబొయ్యే భార్యాభర్తలుగదా!

ఆన : ఏదో! రాబొయ్యేకాలంలో కాబొయ్యే భార్యాభర్తలు, మొగుడు పెళ్లాలు, ఆలుమగలు, పతి పత్నిలు వీరేనా నాన్నా! (నవ్వాడు)

(అందరూ నవ్వారు)

పరో ; పోండి నాన్నా ! (సిగ్గుతో లోనికి పోవును)
విశ్వ : అ : మామయ్యా ! రామాలయానికి ట్రష్టీబోర్డు ఏర్పరచారట మీకు తెలుసా ?
భూవ ; తెల్పు విశ్వం !
ఆన : ప్రెసిడెంట్ ఎవరూ ?
విశ్వ : మా బాబాయ్ ధర్మరాజు! ధర్మాన్ని పేరులో పలుకుతూ అధర్మాన్ని అందలమెక్కించే మేకవన్నెపులి.
భూవ : బాబూ విశ్వం ! అతన్నేమీ అనకు పెద్దవాడు.
ఆన : పెద్దం బుద్ధులు సక్రమంగా ఉండాలి నాన్నా.
భూవ : అన్నింటికీ ఆ దశరథరాముడే ఉన్నాడురా బాబు !
విశ్వ : ఏంటి మామయ్యా ! దేవుడు రాముడూ అనీ, ఆ దేవుడేగా నీకి అన్యాయం చేసింది.
భూవ : ఆ మాట అనకుబాబు. ఆ పరంధాముడు ఎవరికీ అన్యాయం చెయ్యడు. ఇదంతా పదవులకోసం మానవుడు చేస్తున్న మాయ.
ఆన : సరే.... మీ వేదాంతం మీకు, నేను నా మిత్రుల్ని కలుసుకోవాలి. మళ్ళీ వస్తా (బయటికి వెళ్ళాడు)
విశ్వ : మామయ్యా ! ఇప్పుడు దేవాలయానికి సంబంధించిన ఆస్తి అంతా వాళ్ళ అధీనంలో ఉంటుందిగా ?
భూవ ; వారికీ – ఆస్తికీ మధ్య ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఒకరు ఉంటారు.
విశ్వ ; ఆఫీసర్ని తన వలలో వేసుకొని ఆ ధర్మరాజుగారు ధర్మంగా దేవుణ్ణి దగా చేస్తాడు.
భూవ ! దేవుడ్ని దగా చేసినవాడు ఎన్నటికీ బాగుపడడు.
విశ్వ : లాయర్ విశ్వనాథ్‌గారేమన్నారు ?
భూవ ; మన నిర్దోషిత్వానికి ఎలాంటి ఆధారం దొరకలేదుకదా మీరు ఛేసిందే మంచిపని అని అన్నారు. జరిగిందేదో జరిగిపోయింది. ఇక ఆ విషయాలన్నీ మర్చిపోవాలి విశ్వం. బాబూ నేను రామాలయానికెళ్ళి వస్తాను.

సరో : ఇదిగో నాన్నా భూపతి, వంశీ (ప్రవేశించి)

భూప : (తిరుకొని) సరోజా : విశ్వానికి భోజనం పెట్టమ్మా !

సరో : సరే ! (భూపతి బయటికెళ్ళేరు)

విశ్వ : (టక్కున సరోజని కౌగిలించుకున్నాడు)

సరో : అయ్యో : వాన్నగారూ !

విశ్వ : (వదిలాడు - భూపతి లేకపోయేసరికి మళ్ళీ కౌగిలించుకోబోయాడు)

సరో : (వారిస్తూ) మరీ తొందరపడిపోతున్నావ్ విశ్వం : ఎవరన్నా చూస్తే ఏమనుకుంటారు ?

విశ్వ : కాబోయ్యే ఆలుమగలు గదా ఊసులాడుకుంటున్నారు అనుకుంటారు.

సరో : సరసం తర్వాత ముందు భోంచేద్దురు పదండి.

విశ్వ : నిన్ను చూస్తుంటేసరి ఆకలి నాకు ఆరుమైళ్ళ దూరంలో ఉంటుంది

సరో : ఆఁ ! అలాగా !! (యాంగిల్)

విశ్వ : ఇలాగే నీ అందాన్ని ఆస్వాదిస్తూంటే ఆకలెలా అవుతుంది.

సరో : సరే ! నీవిలాగే చూస్తూ ఉండు. నేనలాగే లోనికి వెళతాను.

(ప్రేమ గీతం)

Song No. 6

(విశ్వం పాట పాడుతున్నాడు - సరోజ శృతి కల్పింది)

— తెర —

ఐదవ రంగం

-: తెర లేచేసరికి :-

[గుడిలో పూజారి మంత్రోచ్చారణ, గంటల శబ్దాలు వినిపిస్తూంటాయి. భూపతి గర్భాలయం ఎదురుగా నిలచి దేవునికి నమస్కారిస్తూంటాడు. పూజ అయినది. పూజారి ఒక చేతిలో హారతి పళ్ళెం, మరొకచేతిలో శఠగోపురంతో గర్భాలయంనుండి వస్తాడు. పళ్ళెంలో భూపతి కానుకవేసి, హారతి కళ్ళకద్దుకుంటాడు. పూజారి శఠగోపురం, ప్రసాదం పెడ్తాడు భూపతికి]

భూప ; పూజారిగారు ఈ రోజు సీతారాముడెందుకో పేలవంగా, కళావిహీనంగా కనిపిస్తున్నాడు ?

పూజా: పవిత్రమైన శివ ఆలయంలోకి దొంగలూ, స్వామిద్రోహాలు వస్తూ ఉంటే ఆయన మాత్రం ఏంచేస్తాడు ?

భూప ; పూజారిగారూ ?

పూజా; ఏమిటయ్యా భూపతి ! మరి ఈ ఆలయంలోనికి దొంగలు రావటం లేదా ?

భూప ; నేను అడుగుతుంది దొంగల్నిగూర్చి కాదు, స్వామివారి అలంకరణ గూర్చి.

పూజా; స్వామివారి అలంకరణ బాగా లేదంటే ఎలా ఉంటుందండీ? స్వామి వారి నగల్ని రాత్రికి రాత్రి మార్చివేసి పెద్దమనిషిలాగా ఉంటివి. స్వామి కళావిహీనంగా కాక ఎలా ఉంటాడు ?

భూప ; పూజారిగారూ !

పూజా: ఏమిటయ్యా! అలా గొంతు పోరవేసుకుంటావు. ఉన్నమాట అంటే ఉండూరు అచ్చిరాదట. నీవు స్వామివారి నగల్ని అపహరించలా?

భూప: దొంగనైనా - దొరనైనా ఆ లీలామానుష వేషధారే తెలుపాలి. నేను దొంగనో దొరనో ఆ పరంధాముడికే తెలియాలి.

పూజా; తెలుస్తూనే ఉందిగా మీరందరికీ! నివురు గప్పిన నిప్పువని.

భూప; పూజారిగారూ! అన్నీ తెల్సిన మీరు ఇలా మాట్లాడటం ఏం బాగాలేదు.

పూజా: అన్నీ తెలిసినవాడిని గాబట్టే నీ అసలు రూపం తెలిసి మాట్లాడు తున్నాను. ఏమీ తెలియనవ్వాళ్ళా అమాయకుడిలా నీవే ఒక దేవుడవని నమ్మాను.

భూప; పూజారిగారు - నీవెన్ని మాటలు మాట్లాడినా ఆ మాటలో నన్ను ఒక దైవవనిచేసి మాట్లాడుతున్నావు, కాని నీ అంతరాత్మ అందుకు వ్యతిరేకంగా నీలోనే ఘోషపెడుతుంది.

పూజా: ఇదివరకు రోజులన్నీ దేవుడూ - దేవుని మహిమలతో వెళ్ళ బుచ్చావు. ఇప్పటినుంచి మనిషి - మనిషి అంతరాత్మను గూర్చి ప్రభోధిస్తావా మహానుభావా!

భూప; ఇంతమంది మహానుభావులులేరు పూజారిగారు. అందరికీ మహను భావుడు ఆయనొక్కడే.

పూజా; ఆహాహా! ఏమి నమ్మిస్తావయ్యా మనుషుల్ని మాటల గారడీతో మోసం చేయకు భూపతి.

భూప; పూజారీ! నిజా నిజాలు తెల్సుకోలేని అవివేకివై ఇలా తూలనాడు తున్నావు. నిజం బయటపడ్డరోజు ఈ లోకం నిన్నూ నీ అను యాయుల్నీ తరిమి తరిమి కొడుతుంది వస్తా!

(రెండడుగులు వేశాడు. బయటినుంచి ధర్మారాజు ఎదురువచ్చాడు)

ధర్మ : రాజేంద్ర భూపతిగారా ! నమస్కారం.

భూప : నమస్కారం !

ధర్మ : పోలీసులకన్నా చెప్పారా నగలు దొంగిలించావని.

భూప : పోలీసులే కాదు. ఆ యమకింకరులు వచ్చినా నేను చెప్పను, చెప్ప లేను. ఎవరు వచ్చినా చెయ్యని నేరాన్ని నా చేత చెప్పించలేరు.

ధర్మ : ఏమిటో అంత గట్టిగా చెప్తున్నారు ?

భూప : నాకు మీతో మాట్లాడాల్సిన పనిలేదు.

ధర్మ : అలాగా !

భూప : ఔను. (బయటికి వెళ్ళేడు. ధర్మరాజు భూపతి వెళ్ళినవైపే చూస్తూ న్నారు)

ధర్మ : మండూకం !

పూజా: (మౌనం)

ధర్మ : మండూకం !

పూజా: మండూకం గాదు, మండూక శాస్త్రి అని పిలవండి !

ధర్మ : మండూకం ! నువ్వు మెట్టుకి మెట్టు పైకి పోవాలని ఉందా, కిందకి దిగాలని ఉందా ?

పూజా: పైకిపోయినా కిందకిపోయినా నాకు ఇవ్వవలసిన కనీస మర్యాద ఇవ్వండి చాలు. పూజాకీ అని పిలవండి, లేదా మండూకశాస్త్రి అని పిలవండి.

ధర్మ : మీకీ పేరు ఎందుకు పెట్టారు ?

పూజా: మా నాన్నగారికి పిల్లలు పుట్టి పోతుంటే ఇలాంటి యధవ పేరు పెడితే బ్రతుకుతారని ఎవరో యధవన్నర యధవ చెప్పాడట. అందుకని ఈ మండూకనామం నాకు తగిలించారు.

ధర్మ : అయితే మేము ఎంతసేపంగా పిలిస్తే అంత ఎక్కువ కాలం బ్రతుకుతావయ్యా మండూకం.

పూజా: అదిగో మళ్ళా—

ధర్మ : ఇక అసలు - ఇప్పుడు చెప్పిన రాజేంద్రమహాపతి మంచి చిక్కులో ఉన్నారు. ఎప్పుడు బయటపడలేదన్నారు ?

పూజా: ఇవాళే నండి.

ధర్మ : ఇంకా దేవునిపై భక్తిపోలేదు ?

పూజా: ఎందుకు పోతుందండీ ! ఈ చిక్కులేని రామయ్యవాళ్ళ ఇలవేల్పు గదండీ !

ధర్మ : ఇలవేల్పై ఇల్లుగుల్ల చేయాలి !

పూజా: గుల్లకాక ఇంకేముందండీ ! ఈ కేసుతో వాళ్ళ ఆస్తికాస్త చిత్తు చిత్తయిపోయింది.

ధర్మ : ఈ ధర్మరాజు వారికి అడ్డు ఎవరూలేరన్న మాట. హ హ హ ....

పూజా: అన్నమాట ఏమిటండీ ఉన్నమాటే —. మీ మాటకు ఎదురులేదు, మీ వాక్కే వేదవాక్కు.

ధర్మ : ఇంక పొగడకండి మండూకం .... ఇదిగో (డబ్బుతీసి పూజారి కిస్తాడు)

పూజా: (తీసుకుంటూ) వచ్చి నిజాన్ని వప్పగ్గా చెబితే ఫలహారం పడుతుంది. (కళ్ళకద్దుకుంటాడు)

ధర్మ : నా మాట వింటూఉంటే ఇవేకాదు. కనకవర్షం కురిపిస్తా. మహా నైవేద్యం స్వామివారికి పెట్టడం లేదుకదా ?

పూజా: మీరు చెప్పిన తర్వాత చేస్తానా ధర్మరాజా ?

ధర్మ : ఆగండలం వెలిగించటం లేదుకదా ?

పూజా: అగంచలం వెలిగిస్తున్నాను ధర్మరాజా!

ధర్మ : నేను చెప్పిందేమిటి?

పూజా: దేవాలయంలో అగంచలం వెలిగించకపోతే ఈ గ్రామానికే ముప్పు వాటిల్లుతుందయ్యా!

ధర్మ : మందమూకం దేవుడిమీద నాకు నమ్మకం లేదయ్యా ఏదో ప్రజలను మెప్పించటానికి ఇలా దేవాలయం దగ్గరకు రావటం, నీతో మాట్లాడటం. అంతే దేవుడంటే ఉత్తరాతిరొస్తు కదంటయ్యా మందమూకం.

పూజా: ఇకనుంచి అగంచలం కూడా వెలిగించనులెండి. మీ మాట కెదురు చెప్తానా?

ధర్మ : అలా అయితే ఇదిగో (ప్రాంచేసి ఇస్తాడు)

పూజా: (తీసుకుని కండువా చాటున దాస్తాడు)

ధర్మ : ఆ గుడ్డ చాటెందుకు మందమూకం.

పూజా. ఈ వసన దేవుడికి సోకిందంటే ఆయనకూడా రెండు పెగ్గులు అడుగుతాడు అందుకని ఈతెరచాటు.

ధర్మ : ఛీ పాడిపయ్యా మందమూకం. నేవెళ్తా.

పూజా: అలాగే వెళ్ళిరండి.

(ధర్మరాజు వెళ్ళేడు. పూజారి రామునితో)

న....న....మస్కారం శ్రీరామచంద్రప్రభో నమస్కారం. ఇప్పుడు నేను తీర్థం పుచ్చుకున్నాను స్వామీ....

విష్ణు: (ప్రవేశం) ఏం తీర్థం పుచ్చుకున్నావూ?

పూజా: రేయ్! ఎవరా భ్రష్టుడు?

శిష్యు: (వాసనచూసి) ఎక్కడిదీ వాసన. ఉల్లి వాసనకాదు. మల్లి వాసన కాదు, పిల్లి వాసనకాదు. ఆ... ఆ తెలిసింది గురువుగారూ. మీరు గల్లమెక్కి ఉన్నారు గదూ?

పూజా: సుర్రి మెక్కడ మేంటిరా ?

శిష్యు: ఎక్కడెక్కడ తెల్లగల్లం!
ఎక్కడైనా తెలుసునదే ఎత్తుకల్లం.
అంతా ఒక అమ్మాయి పాత పాడుతుంతె ఎంతి ఆప దాంతో దాంతు చేత్రుంరాలు.

పూజా: ఓరి ఫటవా!

శిష్యు: ఫలవా ఫలవా ఏంటి గురువా పలవాలాగా ?

పూజా: ఎందుకొచ్చావురా ఇక్కడికి ?

శిష్యు: కాపలాకి.

పూజా: ఎవరికి ?

శిష్యు: మీకే!

పూజా: నాకు కాపలా పంపారా! ఎవర్రా వాళ్ళు ?

శిష్యు: అమ్మగారు.

పూజా: ఆఁ! ఎందుకు ?

శిష్యు: మీరు.... మీరే.... ....

పూజా: చెప్పరా.

శిష్యు: మీరే ఆ చివరి గొందిలోఉన్న ముండమోపి ముత్యాలమ్మతోటి ముచ్చట్లాడుతున్నారంతగా ?

పూజా: ఆఁ! దానికీ తెలిసిందీ ?

శిష్యు : తెలవకుండా ఎలా ఉంటుంది నేనే చెప్పాను.

పూజా: అంటే ముందు నీకే తెలుసన్నమాట.

శిష్యు : పోయిన శనివారంనాడు గంపెడు కొబ్బరి చిప్పలు ముత్యాలమ్మ గారి ఇంటికి తీసుకుపోయ్యాపుగా !

పూజా: ఆఁ ! (ఆశ్చర్యంతో)

శిష్యు : రెండు జేసిన్న పులిహోర దాని ఇంటికి తీసకపోతే నేను చూడా !

పూజా: ఎలా చూశావురా భ్రష్టుడా ?

(పూజారి శిష్యుడ్ని కొట్టబోవును. శిష్యుడు పారిపోవును.)

— లైట్లు ఆరిపోవును —

LIGHTS ON

(లైట్లు వెలిగేసరికి పూజారి దేవాలయం వాకిట్లో ఆనుకొని కునికిపాట్లు పడుతుంటాడు. బయటి నుంచి సరోజ పూజాద్రవ్యాలతో ప్రవేశం)

సరో : పూజారిగారూ ! పూజారిగారూ !

పూజా: (మౌనం)

సరో : (స్థాయిపెంచి) పూజారిగారూ !

పూజా: అమ్మో దయ్యం ! దయ్యం (కేకలు పెడుతూ లేస్తాడు)

సరో : నేనండి సరోజను.

పూజా: (కళ్ళు నలుపుకొని చూచి) ఆఁ సరోజవా !

సరో : ఏంటండీ అలా అనుమాన పడుతున్నారు ?

పూజా: అలా నిద్ర పట్టిందో లేదో ఒకవయ్యాం ఆవేశంలో నా దిగ్గర కొచ్చి నా ప్రక్కనే కూర్చుని తిన అంజాన్నంత నాకు అప్పిస్తాను నన్నేలుకో! నన్నేలుకో అంటూ అమాంతం పైబడింది. అంతే అమ్మో అంటూ కేకపెట్టాను. కళ్ళు తెరిస్తే నిజ వున్నావు. పాపిష్టి కలలన్నీ నాకు ఈ వయసులో వస్తున్నాయి.

సరో : ముందు పూజ చేయండి. నేను మా అన్నయ్య కలసి ఊరికెళ్ళాలి.

పూజా: ఇలా ఇవ్వండి. (మంత్రాలు చదువుతూ పూజాద్రవ్యాన్ని అందుకొని గర్భాలయంలోకి వెళ్ళాడు. సరోజ నమస్కరిస్తుంది. హారతి తెచ్చారు. కళ్ళకి అద్దుకున్నారు ప్రసాదం తీసుకొని)

(ప్రతాప్, కిరణ్, మదన్ ప్రవేశం)

సరో : పూజారిగారు! దేవునికి నైవేద్యం చెల్లిస్తున్నారా !

పూజా: నీ అంజాన్నంతా దేవునికి నైవేద్యం చేస్తున్నావుగా.

సరో : పూజారిగారూ .

పూజా: ఉన్నమాట అంటే అంత ఉలుకెందుకో!

సరో : ఏమిటి మీరంటున్నది ?

ప్రతా : పూజారిగారూ! ఆడపిల్లతో ఏమిటి మీ పరాచకాలు ?

కిర : పూజారిగారు ! మీకు కళ్ళు నెత్తికెక్కాయి లాగుంది. మీరు అనాల్సిన మాటకాదు అది !

మద : కూతురులాంటి సరోజతో సరస సల్లాపాలాడాలని ప్రయత్నిస్తావా. ఇది మొదటి తప్పుగా భావించి ఊరుకుంటున్నాం. హ హ హ

కిర, ప్రతా, మద: (నవ్వుతూ ఉంటారు)
సరో : ఏమిటీ నవ్వులు ?
ముగ్గురూ: (నవ్వుతారు)

సరో ; ఏంటి? నాకేంటో భయంగా ఉంది. దయచేసి మీ నవ్వులు ఆపండి. అసలెందుకు మీరిలా నవ్వుతున్నారు?

ప్రతా : నీ అందానికి ఆకర్షించబడి!

కిర : నీ యవ్వనానికి మా జోహార్!!

మద : వసంతైన వదహారేళ్ళ పరువానికి పరవశించి నవ్వుతున్నాము!!!

సరో ; నాకంతా అయోమయంగా ఉంది. పూజారిగారూ ఏమిటీ విషమ పరిస్థితి.

పూజా; నీ ఆరాధ్యదైవాన్నే అడుగు. (దేవుని చూపుతూ)

సరో ; దేవుడూ! ఏమిటీ గోల?

ప్రతా ; ఇది గోలకాదు. నరగోల?

కిర ; ఇది లీలకాదు. ప్రేమలీల!

మద ; ఇది వేదనకాదు. ఆరాధన! ప్రేమారాధన.

సరో ; మీ కాళ్ళకు దణ్ణం పెడతాను. నన్ను పోనివ్వండి! నన్నేమీ చెయ్యకండి.

ప్రతా ; (నవ్వి) వలలోపడ్డ వయ్యారిభామను వదిలే వాజమ్మకాదు ఈ ప్రతాప్!

కిర ; చేజిక్కిన చెంచలాక్షిని చేజారవిడిచే చేవ జచ్చిన చెపలమ్మ కాదు ఈ కిరణ్!

మద : నా మనసులోని పిల్ల మందిరానికొచ్చి మరులు గొల్పుతూ ఉంటే మనసు చంపుకునే మతిలేని మనిషికాదు ఈ మదన్!

ప్రతా ; పూజారీ! నీ దేవుణ్ణి ఒక క్షణం కళ్ళు మూసుకోమని చెప్పు.

కిర ; నీ రాముణ్ని ఒక నిముషం విశ్రమించమను.

మద : నీ రఘుకుల రాముణ్ని రగడచెయ్యవద్దని చెప్పు.

పూజా: అయ్యా! పవిత్రమైన ఈ ఆలయంలో అంత పాపపు పనులు చెయ్యటం ఏమంత మ....మంచిది, కా....కా—

ప్రతా ; ఇదిగో నీ జీవితం (డబ్బు ఇచ్చును)

కిర ; ఇదిగో నీ భవిష్యత్తు (డబ్బు ఇచ్చును)

మద ; ఇదిగో నీ కిరాయి (డబ్బు ఇచ్చును)

పూజా; హ హ హ! ధనలక్ష్మి ధనలక్ష్మి (కళ్ళకద్దుకుంటూ దేవునితో) ఉత్తమజన బాంధవా, అనాథరక్షకా ఈ దీనులు అర్థిస్తున్నారు. వారి ప్రార్థనలు మన్నించు సాకేతసార్వభౌమా ఊ—కానివ్వండి—ఆలస్యం అమృతం విషం అన్నారు నాలాంటి పెద్దలు.

సరో : (కోపంతో) పూజారీ! నీ పాపం పండింది. ఛీ నీదీ ఒక బ్రతుకేనా? నీ కళ్ళముందు ఒక అబలకు అన్యాయం తలపెట్టిన ఈ అధములకి అండగా నిలుస్తావా? పూజలు పునస్కారాలు చేశావు కదయ్యా! నిష్ఠలూ నియమాలూ జరిపావు కదయ్యా ఇవన్నీ ఎందుకు తగల పెట్టావ్? డబ్బుకోసం అడ్డమైన గడ్డితినే నువ్వు భక్తుడివేనా? పునీతమైన దేవాలయంలో పాపానికిపాల్పడే నువ్వు పూజారివేనా? నువ్వు మనిషివేనా? నీకసలు మనసుందా? నీకూ నాలాంటి ఆడ పిల్లలున్నారే! రేపు వాళ్ళు నాలాగే అబలగా మిగిలిన రోజు తెలుస్తుంది నీకు బాధఅంటే ఏమిటో! నువ్వు ఆడపిల్లల తండ్రి వైతే ఇలా చెయ్యవు. (దేవునితో) భగవాన్ ఏమిటి నాకీ పరీక్ష?

ఈ కిరాతకుల కబంధ హస్తాలనుండి కాపాడువేవా! (ముగ్గురూ నవ్వుతారు-పూజారికూడా శృతి కల్పాడు) చూడు భగవాన్! ఆ కామాంధులు ఎలా నవ్వుతున్నారో! ఆ నవ్వులకే నా నరాలు కంపించి పోతున్నాయి ఈ క్రూరమృగాల బారినుంచి కాపాడు భగవాన్! కాపాడు!!

(సరోజ మాటలకు పూజారి చలించాడు. పూజారి అడ్డుపోయాడు)

పూజా: ఆగండి! ఈ దురాగతం ఆలయంలో జరగటానికి వీల్లేదు. అబలకు అన్యాయం చేయకండి!

(మదన్, కిరణ్‌లు పూజారిని లాక్కెళ్ళారు బయటికి మళ్ళీ వచ్చారు. ప్రతాప్ సరోజను గర్భాలయంలోకి లాక్కెళ్ళాడు. సరోజ కేకలు పెడుతుంది. బయటినుంచి సత్యానంద్ ప్రవేశం. పూజారి మెల్లగా బయటికెళ్ళాడు—)

ఆన: చెల్లాయ్! రేయ్ ప్రతాప్! నా చెల్లెలొదలండి, రేయ్ కిరణ్, మదన్, ఏమిటీ ఈ దురాగతం? నా చెల్లిని వదలండి. (గుడిలోకి వెళ్ళబోవును. కిరణ్ ఆనంద్‌ను కత్తితో పొడిచాడు ఆనంద్ మరణించాడు. మదన్, కిరణ్‌లు సత్యానంద్ శవాన్ని బయటికి పట్టి వచ్చి దేవాలయంలోకి వెళ్ళారు. ముగ్గురూ సరోజను అనుభవించి బయటికి వెళ్ళారు)

కిరణ్ కత్తి క్రిందపడి ఉంటుంది. —సరోజ మెల్లగాలేచి గర్భాలయం గడపదాటి అలాగే గడపపై పడిపోయింది. తల రేగిఉంది. జాకెట్ అక్కడక్కడా చినిగి ఉంది. శరీరంపై గోళ్ళతో గీకిన రక్తపుచారలు ఉంటాయి. నొదిటి బొట్టు చెదిరింది. ఆవేదన కట్టలు తెంచుకోగా దేవునితో ఇలా అంటుంది—

సరో: దేవుడా! ఏం చేస్తున్నావయ్యా? నా పవిత్రత భగ్నమయింది. ఈ సంఘం నన్ను బ్రతకనివ్వదు. నేనేం పాపం చేశానయ్యా దేవుడా? నీ ఎదుటనే నా పవిత్రత మంటగలుస్తూఉంటే రాయిలా చూస్తూ ఉన్నావా? నేనేం పాపం చేస్తే నాకీ నికృష్టపు బ్రతుకును ప్రసాదించావు? చీకటి విలయతాండవం చేసే నీ కోవెలలో దీపం వెలిగించానే అదేనా నా పాపం? ధూప, దీప, నైవేద్యాలతో నిన్నారాధించానే నా ఆరాధనలే నా పాలిటి శాపాలా? ఆ రాక్షసుల కబంధ హస్తాల్లో గిలగిలా కొట్టుకుంటూ "రామా రామా" అని అరిచానే నా ఆర్తనాదాలు నీకు వినిపించలేదా? వినిపించినా ఏమీ చెయ్యలేకచూస్తూ ఊరుకున్నావా? నువ్వు దిక్కులేని దేవుడవయ్యా! పవిత్రంగా నిన్ను పూజించే నన్ను అపవిత్రురాలిగా చేయించావు. నువ్వు బాగుపడవు దేవుడా! నీకింక పూజలులేవు. పునస్కారాలు లేవు. నీ కోవెలలో దీపం వెలిగించే దిక్కే ఉండదు. నా శాపం ఊరికేపోదు. నీ కోవెల నాశనమై స్మశాన వాటికగా మారుతుంది. నీ వైభవం పతనమైపోతుంది.

శీలాన్ని కోల్పోయిన ఆడదాన్ని ఆదరించేంతదాకా ఈ సంఘం ఎదగలేదు. లోకులు పలుకాకులై నన్ను పొడిచి పొడిచి చంపుతారు. ఆ నికృష్టపు బ్రతుకు నాకొద్దు. దేవుడా! హా! దేవుడా! నువ్వు నన్నొక అందాల బొమ్మగా సృష్టించావు. అందరూ నన్ను అందాలరాశి అని పొగిడారు. ఈనాడు నీవే నా శీలానికి శిక్ష

విధించావు. అపవిత్రతకు బలిచేశావు. ఈరోజు ఈ సంఘం నన్నొక పతితని, కులటనీ, వ్యభిచారనీ వేలెత్తిచూపి పకపకా నవ్వుతుంది. ఆ నవ్వులు నేను వినలేను. ఆ శక్తి నాలోలేదు. అందుకే చస్తాను. (కత్తిని చూచి) హం! నాకోసం ఈ కత్తినికూడా సిద్ధంగా ఉంచావా? (కత్తితోపొడుచుకొని) దేవుడూ నా కథనిలాముగించావు దేవుడూ నాలాంటి అభాగ్యురాలిని ఇక సృష్టించకు. సృష్టించినా ఈ పతిత బ్రతుకునే ఆమె నుదుటి తిలకంగా దిద్దకు. దేవుడూ.... దేవు....డూ....దేవు....   (మరణించింది)

(తెరలో విషాద సంగీతం. బయటనుంచి భూపతి పరుగులాంటి నడకతో వస్తాడు——)

భూప: ఆఁ! (మరణించిన సరోజని చూశాడు. స్థాణువులా నిలబడి పోయాడు. అతనిహృదయంలో కోటి అగ్నిపర్వతాలు బ్రద్ధలైనాయి) అమ్మా సరోజా! ఎవరమ్మా? ఎవరమ్మానిన్ను చంపినదుర్మార్గులు? (పరిశీలనగా చూచి) ఆఁ! నిన్ను! నిన్ను! సరోజా! నిన్ను అపవిత్రం చేసిన ఆ పాపి ఎవడమ్మా? (దేవునితో) దేవుడూ నువ్వన్నా చెప్పవయ్యా! నా బంగారు తల్లిని మలినం చేసిన ఆ కిరాతకుడెవరో చెప్పు, దేవుడూ! నా సరోజని ఎవడో కామాంధుడు తన కామానికి బలిపెట్టాడు. ఆ రాక్షసుడి చేతుల్లో నా చిన్నారితల్లి ఎంతగా క్షోభించిందో! దేవుడూ నువ్వేం చేస్తున్నావయ్యా? రాక్షసుడి చేతిలో రాజహంసలా గిలగిల కొట్టుకొంటూ దేవుడూ

— దేవుడా అని కేకలు పెట్టి ఉంటుంది. ఆ కేకలు నీదాకా రాలేదా! నీ కళ్ళముందే ఇంతటి మహాపచారం జరుగుతూఉంటే రాతిబొమ్మలా చూస్తూ ఉన్నావా దేవుడా? ఆర్తజనబాంధవుడూ, అనాథ రక్షకుడు అని అంటారుకదయ్యా నిన్ను. నా సరోజ జీవితాన్ని చీకటిచేసి, ఆ చీకటినికూడా ఈ లోకంనుంచి పారద్రోలావు. దుష్ట శిక్షణ, శిష్టరక్షణ కొరకు దశావతారాలెత్తిన దశరథ రాముడవు కదయ్యా. పవిత్రమైన నీ సన్నిధిలో జరిగిన ఆ ఘోరకలిని ఆప లేక మూగబోయావా దేవుడా: హ హ హ (నవ్వాడు. పిచ్చిగా నవ్వాడు) దేవుడా! నీ గుడిలో దీపం వెలిగించే దిక్కులేక చీకటిలో నీవు మునిగిఉంటే నా బంగారుతల్లి సరోజ నీ కోవెలలో దీపం వెలిగించింది. నీకు నైవేద్యం పూజారి పెట్టకుంటే – నా బిడ్డ నీకు నైవేద్యం పెట్టింది. అలాంటి నా బిడ్డ ఆపదలో చిక్కుకొని నీ రక్షణకోసం గొంతు పగిలేలాగా, గుండెలు అవిసేలాగా ప్రార్థిస్తే — కనీసం కనెత్తికూడా చూడలేని నువ్వొ ఒక దేవుడవేనా ఛీ— నువ్వు దేవుడవుకావు—దయ్యానివి. నువ్వే దేవుడవైతే, నీలోనే మహిమేఉంటే నా బిడ్డని రక్షించేవాడివి. ఒరేయ్ దేవుడా పారిపోరా పారిపో! ఏ చేతులైతే నీకు గోరుముద్దలు తినిపించాయో ఆ చేతుల్నే నరికేశావు. ఏ చిన్నారి తల్లైతే నీ గుడిలో దీపాలు వెలిగించిందో ఆ తల్లి జీవిత జ్యోతినే ఆర్పేశావు. ఇంక నువ్వెం దుకురా పారిపో! మా నాన్న నీకు గుడి కట్టించాడనీ నీవు మా

ఇంటి ఇలవేల్పువని మురిసిపోయాము. కాని ఈనాడు ఈగుడి నాబిడ్డకు స్మశానంగా మారింది. స్మశానంగా మారింది. (సరోజతో) అమ్మా సరోజా! ఈ నాన్నను వదిలేసి నువ్వెళ్ళావా అమ్మా! (కత్తిని తీసి చేతిలో ఉంచుకొనును) నన్ను దుఃఖ సాగరంలో ఈదులాడ మనివెళ్ళావా ?

(బయటినుంచి ధర్మరాజు, ప్రతాప్, కిరణ్, SI పూజారి ప్రవేశం)

SI ; హేండ్సు అప్ ! You are under arrest.

ధర్మ: ఆఁ ! ఎంతఘోరం ! ఎంతఘోరం ! కన్నకూతుర్ని కత్తితో పొడిచి చంపే తండ్రిని ఇప్పుడే చూస్తున్నాను. SIగారు అసలేం జరిగిందంటే---ఈ అమ్మాయికి పెండ్లి చెయ్యలేక, కట్నమిచ్చి మంచి పెండ్లికొడుకుని తేలేక - ఇలా చంపేసి ఉంటాడు.

ప్రతా : పవిత్రతకి ప్రతిరూపంగా మిగిలిన ఈ రామాలయంలో వ్యభిచారం సాగించి వ్యభిచార గృహంగా మార్చాడు ఈ కిరాతకుడు.

కిర : పాపాత్ముల్ని ఎంతోమందిని చూశానుగాని కన్నకూతురిచేత వ్యభిచారం చేయించి కూతురి శీలంపై పొట్ట గడుపుకునే ఈ పాపిని ఈరోజు ఇక్కడే చూస్తున్నా.

మద : కన్న కూతుర్ని కత్తిలో పొడిచి చంపటానికి చేతులెలా వచ్చాయి ఈ కసాయి మనిషికి.

SI ; మిష్టర్ భూపతి : మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నా.

భూప : (నవ్వి) ధర్మరాజు : అనేపేరు చాటున అధర్మాన్ని 4 పాదాలా నడిపించే ఈ ధర్మరాజుని అరెస్ట్ చెయ్యండి. కత్తికోక ప్రాణం తీసే ఈ కసాయి మనిషి ప్రతాప్‌కి సంకెళ్ళు వేయండి. హు ! ఇక

వీరు ఉంటారు. ఊళ్ళో కన్నెపిల్లల్ని కాముక దృష్టితో చూచివారి కన్నెత్వాన్ని కాటువేసే కామ పిశాచాలు ఇవి. వీటికి వెయ్యండి బేడీలు. నన్ను అరెస్టు చేస్తారా హ హ హ....

(పిచ్చిగా నవ్వాడు. అందరివైపు చూచి నవ్వాడు. గోలిలో బైటికి పారిపొయ్యాడు)

SI ; భూపతి ! భూపతి (అంటూ భూపతివెంట బయటికి పోవును)

(విశ్వం ప్రవేశం)

విశ్వ : (సరోజను చూచి) సరోజా ? సరోజా ! ఎవరు నిన్ను చంపింది ! ఏ మానవత్వంలేని ఏమృగం నిన్ను హత్య చేసింది. ఆఁ ! నీ.... నీ....శీలం....హే భగవాన్ ఏమిటీ ఘోరం ?

ముగ్గురూ: (నవ్వుతారు)

విశ్వ : ఆపండి. ఎందుకలా నవ్వుతున్నారు ?

ప్రతా : నీ తెలివి తక్కువతనానికి !

విశ్వ : ఆఁ !

ధర్మ : మరి లేకపోతే ఏంటి విశ్వం ! సరోజా నీవు మనస్ఫూర్తిగా ప్రేమించుకున్నారు. ఈ సంగతి ఆ భూపతికీ తెలుసు. తెలిసికూడా మన ఊళ్ళోఉన్న కుర్రపిల్లలందరికీ ఈ సరోజను తార్చాడంటే ఆ భూపతి మనిషా లేక మృగమా ?

విశ్వ : ధర్మరాజా ! (పెద్దగా)

ధర్మ : విశ్వం !

విశ్వ : హుఁ ! ఎవరు ఎలాంటివారో ఎవరి బుద్ధి ఎలాంటిదో నాకు బాగా తెలుసు. ఎవరు ఏమేమి నేరాలు చేసి ఎవరిపై నెట్టి ఎలా తప్పు కుంటున్నారో కూడా తెలుసు.

కిర : ఎవర్ని గురించి తెలుసు ? ఏం తెలుసు ?

విశ్వ: నేను చెప్పేమాటలు మీ గుండెల్ని పిండి చేస్తాయి. మీరు చేసిన తప్పులేంటో మీకుబాగా అర్థమవుతాయి. మీరు ఎలా వంచింపబడి ఒక మేకవన్నె పులినీడలో బ్రతుకుతున్నారో తెలుస్తుంది. నా మాటలు మీలో కోపాగ్నిని ద్విగుణీకృతం చేస్తాయి. మీలో [illegible] కార్పణ్యాలు ఒక్కసారిగా విజృంభిస్తాయి.

మద : ఏమిటి ఆ మాటలు !

విశ్వ: ప్రతాప్! నీ చెల్లిని చెరిచింది ఎవరు ?

ప్రతా : ఆ రాజేంద్రభూపతి !

విశ్వ: కిరణ్ నీ తండ్రిని భగ్గు భగ్గున మండే [illegible] సజీవంగా సమాధి చేసిందెవరు ?

కిర : వాడే ఆ నీచుడు రాజేంద్రభూపతి —

విశ్వ : మదన్! మీ నాన్నను కత్తితో పొడిచి చంపింది ఎవరు ? [illegible] దిక్కులేని పక్షులుగా మార్చిందెవరు ?

మద : హం! వాడే! వాడే ఆ మిత్రద్రోహి, [illegible] భూపతి !

విశ్వ : (నవ్వి) హం! న్యాయా న్యాయాలు తెలుసుకోలేని [illegible] అంటే మీరే !

ప్రతా : ఏమిటా మాటలు ? కళ్ళు మూసుకొని [illegible] !

విశ్వ: కళ్ళు మూసుకుని ప్రవర్తిస్తుంది మీరు. గ్రుడ్డిగా [illegible] నమ్మింది మీరు ! స్వార్థపరుల కుతంత్ర వన్నాగాల్లో [illegible]

స్వార్థపరులకు తొత్తువై వారిమధ్యల్లో పెత్తై ప్రక్కలో బల్లెమున్న సంగతి మరచింది మీరు !

కిర : అంటే ?

విశ్వ : ఇంకా అర్థంకాలేదా ? ఎవరైతే నీ తండ్రిని చంపారో వారినీడలో నీవున్నావు. ఏ నాగుపామైతే మీ నాన్నను కాటువేసిందో ఆ పాము పడగనీడలో నీవున్నావు. ఎవరైతే మీ నాన్నను నిప్పుల్లోకి నెట్టించి చంపారో వారికే నీవు చేతులెత్తి మ్రొక్కుతున్నావు.

కిర : విశ్వం ! (పెద్దగా)

ప్రతా : మాటలు జాగ్రత్తగా రానియ్యి.

విశ్వ : కథ ముగింపుకొచ్చింది ప్రతాప్ ! ఏ కిరాతకుడైతే నీ చెల్లెల్ని చంపాడో ఆ కిరాతకుడికి నీవు సేవలు చేస్తున్నావు ! ఏ కామాంధుడయితే నీ చెల్లెల్ని చెరిచి ఆమె జీవితాన్ని అంధకార బంధురం చేశాడో ఆ కామాంధుడి దయాదాక్షిణ్యాలపై బ్రతుకుతున్నావు నీవు. ఏ దుర్మార్గుడయితే నీ చెల్లెలి మొదటిరాత్రిలో నిప్పుల వర్షం కురిపించి ఆమె జీవితాన్ని మోడుగా మార్చాడో ఆ దుర్మార్గుని జీవితాన్ని నందనవనం చేస్తున్నావు నీవు !

ప్రతా : వి....శ్వ....ం ! (పెద్దగా)

మద : ఏమిటా మాటలు ?

విశ్వ : నేనూ అదే చెప్తున్నా మదన్ ! నీ తండ్రిని పొట్టన పెట్టుకున్న దుష్టుడికి నీవు దణ్ణం పెడుతున్నావు ! ఎవరైతే నీ తండ్రిని నెత్తురు మడుగులో గిలగిల కొట్టుకునేట్టుగా చేశాడో ఆ ఖూనీ కోరు నిన్ను నమ్మించి వంచిస్తున్నాడు. అతని మాయమాటలకి, నక్కజిత్తులకి నీవు లొంగిపోయావు. ఇప్పటికైనా తెల్సుకుని

వాడిపై ! ఆ మేకవన్నె పులిపై దెబ్బకుదెబ్బ, మాటకుమాట, రక్తానికిరక్తం, ప్రాణానికిప్రాణం బదులు తీసుకోండి. మీగుండెల్లో మండే మంటలు ఆరిపోయేదాకా ! మీలోని ప్రతీకార జ్వాలలు చల్లబడాయ నయ్యేదాకా మీ కక్ష తీర్చుకోండి !

మద : ఎవడు వాడు ?

విశ్వ : చెప్తాను. చెప్పిన తర్వాత అతన్ని మీరేంచేస్తారు ?

ప్రతా : నా గుండెలో మండేమంటలతో వాడ్ని వాడివంశాన్ని కాల్చిబూడిద చేస్తాను ! ఆ కామాంధుని రక్తంతో నా చెల్లి సమాధికి రక్తాభిషేకం చేస్తాను !

కిర : నా తండ్రిని ఎంత నీచాతినీచంగా చంపాడో అంతకంటే నికృష్టంగా చంపుతాను. వాడ్ని ముక్కలు ముక్కలుగా చేసి ఉప్పుపాత్రలో ఊరేస్తాను.

మద : నా తండ్రి ఎలా రక్తపు మడుగులో గిలగిలా కొట్టుకున్నాడో ! అలాగే వాడు చివరి ప్రాణంతో అల్లాడిపోతూఉంటే కళ్ళారాచూచి తరిస్తాను. వాడి గుండెల్ని చీల్చి ఆ రక్తాన్ని త్రాగుతాను. చెప్పు ఎవడు వాడు.

విశ్వ : అడుగో వీడే ! ఈ ధర్మరాజు !

ముగ్గురూ: ఆఁ !

ధర్మ : (నవ్వి) నాకు తెలుసును విశ్వం ! నీవు నా అన్న కొడుకైనా ఏదో ఒకరోజు ఏదో ఒకవిధంగా నాకు కష్టాలు కలిగిస్తావనే నేను ముందుగానే ఊహించుకున్నాను. ఇప్పుడు నీవు ఎలా తప్పుకుంటావో

నేను చూస్తాను. (రివాల్వర్ తీసి) విశ్వాన్ని కాల్చాడు. విశ్వం తప్పుకున్నాడు. కానీ విశ్వం చేతికి ఒకగుండు తగిలింది. విశ్వం -- అబ్బా— అన్నాడు) ఒరేయ్ చవటపన్నాసులూ రండిరా! అందరూ ఒకే లైన్‌లోకి రండి. ఒకే ఒక్క బుల్లెట్‌తో మీ అందరిపేడా విరగడై పోతుంది. రేయ్ విశ్వం! నీ ఆయువు అనంత విశ్వంలో ఐక్యం కాకముందే నీ కడసారి కోరిక ఏంటో చెప్పుకో.

విశ్వ : నీ చావు!

ధర్మ : హ హ హ అది అసంభవం! ఈ ధర్మరాజుకి చావులేదు- అమరుడు!

విశ్వ : ప్రగల్భాలు పలుక్కురా! పరువులేని పెద్దమనిషి, నీ అంత్యకాలం అతి సమీపంలోఉంది. మంచిని వంచించిన వాడికి మనుగడలేదు. ఏక్షణంలో నీ ప్రాణం పరలోకం చేరుతుందో చెప్పలేను.

ధర్మ : ఈ క్షణంలో నీ ప్రాణం పోతుంది. (విశ్వాన్ని కాల్చబోవును. —బయటినుంచి పిడుగురాముడు ప్రవేశించి తుపాకిని ఎగరగొట్టును. పిస్టల్ ఎగిరి ప్రతాప్ ముందు పడుతుంది. ప్రతాప్ పిస్టల్ అందుకొని)

ధర్మ : రేయ్! పిడుగూ!

ప్రతా : ఒరేయ్! నిజంచెప్పు! నా చెల్లెల్ని వీళ్ళ తండ్రుల్ని చంపింది నీవేనా?

ధర్మ : కాదు!

కిర : అబద్ధాలాడకు! ఆరిపోతావ్!

ధర్మ : నేను చంపలేదూ! చంపలేదు!

పిడుగు: అబద్ధాలు ఆడి తప్పించుకోలేవురా!

ధర్మ : ఆఁ ! ఏమన్నావురా !

పిడుగు: అంతకంటే గొప్పగా పిలవమంటావురా ! ఇప్పటిదాకా డబ్బు ఆశ చూపించి, లేనిపోని యథవ భయాలు పెట్టి నన్ను నీవు ఆడించు కొన్నావు. చెయ్యరాని యథవపనులన్నీ నా చేత చేయించావు.

ధర్మ : నమ్మకద్రోహులురా మీరు ?

పిడుగు: ఎవర్రా నమ్మక ద్రోహులు ? నువ్వ నమ్మకద్రోహివి. స్నేహితుడవని నమ్మినందుకు కిరణ్ వాళ్ళ తండ్రిని తగులబెట్టించావు. అది నమ్మకద్రోహం కాదా ?

ధర్మ : నేనుకాదు. రైతులు ?

పిడుగు: పంటకుప్పలు నువ్వు తగులబెట్టి ఆ రైతులచేత చంపించావు. నిజాన్ని బయట పెడతానని నన్ను చంపాలని ప్రయత్నించావు. ప్రతాప్ చెల్లెల్ని చెరిచి చంపింది నీవు. మదన్ తండ్రిని చంపింది నీవు.

ప్రతా : రేయ్ ! ధర్మరాజూ ! నీ అధర్మపాలన ముగిసింది. (కాల్చాడు)

ధర్మ : అబ్బా ! (రక్తం కారింది)

కిర : (కత్తితీసి) నాతండ్రి ఎలా అల్లాడిపోతూ ప్రాణం విడిచాడో ఒక్కసారి చూపించరా మిత్రద్రోహి. (పొడిచాడు)

ధర్మ : అబ్బా ఎంతపని చేశావురా కిరణ్ ?

మద : రక్తానికి, రక్తం — ప్రాణానికి ప్రాణం ! నీ ఆయువుమూడిందిరా అధర్మరాజా ! (కత్తితో పొడిచాడు)

(ధర్మరాజు మెలికలు తిరుగుతూ బాధపడుతున్నాడు, క్రిందపడి ప్రాణం విడిచాడు ! అందరూ నవ్వుతూ ఉన్నారు)

విశ్వ : తెహాభాష్ ! అసలు నేరస్తుడు అంతమయ్యాడు ! మీరు ముగ్గురూ పీడిపత్తులో సత్యాన్ని గ్రహించలేక వచ్చాటి రెండునింత ప్రాణాలను పొట్టన బెట్టుకున్నారు ! అంతే ! అంతే ! సత్యాన్ని తెల్సుకొని అసత్యాన్ని అంతమొందించేలోగా ఎన్నో ఘోరాతి ఘోరాలు జరిగి పోయాయి.

మదన్ + కిరణ్ + ప్రతాప్: మమ్మల్ని క్షమించు !

విశ్వ : హుం : క్షమించాల్సింది నేను కాదురా ! అదిగో ఆ బంగారుతల్లి ! మీ అమానుషత్వానికి ఆహుతి అయిన ఆ అభాగ్యురాలి నడగండి ! (ఏడుస్తూ పిచ్చిగా) సరోజా ! సరోజా !! ఇదుగో వచ్చారు! నిన్ను క్షమించమని అడగటానికి వచ్చారు. తమ తప్పులను మన్నించమని ప్రార్థిస్తున్నారు ! క్షమించు సరోజా క్షమించు ! నిన్ను ఆ దేవుడు క్షమించకున్నా నీవు నిండుమనసుతో వీళ్ళను దీవించు ! తమ తప్పు లను తెలుసుకొని తమ మనసులోని కుళ్ళును కూకటివేళ్ళతో పెకి లించి పరిశుద్ధ ఆత్మతో క్షమాపణ కోరుతున్న వీరిని క్షమించు !

(ముగ్గురూ సరోజను క్షమాపణ అడుగుటకు వంగారు. అదే సమయంలో SI ప్రవేశం)

SI ; Hands up.

(ముందుకు వంగిన ప్రతాప్, కిరణ్, మదన్ అలాగే పైకిలేస్తూ చేతులెత్తారు !

SI ; ఎవరు ఇతన్ని హత్య చేసింది !

ముగ్గురూ: మేము !

SI ; You are under arrest.

ఏయ్ 404 ,505 వీళ్ళందర్నీ అరెస్ట్ చేయండి !

(పోలీసులు వారిని అరెస్టుచేస్తూ ఉంటారు)

విశ్వ : ఇన్‌స్పెక్టర్ — ఒక్క విషయం ! మీరు ప్రభుత్వ ప్రతినిధులు ఈ దేవాలయ పరిస్థితి బాగాచూశారు. ప్రభుత్వంతో చెప్పండి. దేవాలయాల పరిస్థితినిగూర్చి బాగా చెప్పండి. దేవాలయాల్లో ఇలాంటి పిచులవల్ల వ్యభిచార గృహాలుగా మారిపోతున్నాయని మకీ చెప్పండి ! ఇన్‌స్పెక్టర్ మరొక్క విషయం ! సరోజ - మా సరోజ కథను మనిషి మనిషికీ, మనసు మనసుకూ, చెప్పండి. అందరికీ చెప్పి మా సరోజ కథను కంచికిచేర్చండి ! (సరోజపైటను లాగి సరోజపై కప్పుతూ ఉండును. పోలీసులు అందర్నీ తీసుకు పోతూ ఉండును)

— తెర —

.... సమాప్తం ....

రచయిత ఇతర రచనలు

దేవుడా పారిపో!	(నాటకం)	6-00
ముగ్గురూ ముగ్గురే	,,	6-00
అడవి మంటలు	,,	6-00
కిరాయి మనుషులు	,,	6-00
విద్యార్థీ నిద్రలే	(నాటిక)	2-50
ఈ బతుకు మాకొద్దు	,,	2-50
కనువిప్పు	,,	2-50
(అవి)నీతి నీకు దిక్కెవరు?		2-50